VISALAANDHRA Phone 5301 ॐ దయం ★★ Regd No. H. 201

విశాలాంధ్ర

సంపుటి 19 సంచిక 41] విజయవాడ 29—4—1969 మంగళవారం [6 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	విజయవాడలో	పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44–00	రు. 58–00
6 నెలలకు	22–00	29–00
3 నెలలకు	11–25	14–50
నెలకు	3–75	5–00

రుమ్ - రుమ్ చెరువులో మానవ కపాలాలు

కరీంనగర్, ఏప్రిల్ 28

24 పరగణాలజిల్లాలోని రుమ్-రుమ్ చెరువు దగ్గరలో బయటపడ్డ బరిసె 7 మానవ కపాలాలు ఒక ఎముక నిన్న బయటపడ్డాయి.

చెరువులో స్నానం చేస్తుండగా ఒక వ్యక్తి మొదట ఒక కపాలాన్ని గమనించినట్లు యిన్నాళ అందిన వార్తలు తెలుపుతున్నాయి. నిదానంగా పరిశీలించగా యితర కపాలాలు ఎముకలు బయటపడ్డాయి.

తదనంతరం ఎముకలను, కపాలాలను పోస్టుమార్టమ్ నిమిత్తం పంపారు.

రిఫరెండమ్‌లో ఓటమిపాలయిన డిగోల్ రాజీనామా

తాత్కాలికఅధ్యక్షుడుగా ఎలెన్‌పొహర్; ఫ్రాన్స్‌లో తిరిగి 20రోజుల్లో ఎన్నికలు

పారిస్, ఏప్రిల్ 28

అధికార వికేంద్రీకరణ వగైరా సమస్యలపై జరిపిన రిఫరండంలో ఫ్రెంచి ప్రభుత్వ ప్రతిపాదనలను దేశప్రజలు తిరస్కరించడంతో గత 11 ఏండ్లుగా అధికారంలో ఉన్న ప్రెసిడెంట్ డిగోల్ నేడు తన పదవికి రాజీనామా యిచ్చారు.

డిగోల్ రాజీనామా నేటి అర్ధరాత్రి నుంచి అమలుకి వస్తుంది. "ఫ్రెంచి రిపబ్లిక్ అధ్యక్ష బాధ్యతలను వదులుకుంటున్నాను" అని అధ్యక్షభవనంలో నుంచి విడుదల చేసిన ప్రకటనలో డిగోల్ పేర్కొన్నారు.

సెనేట్ అధ్యక్షులు అలెన్ పొహర్ తాత్కాలికంగా అధ్యక్ష పదవీ బాధ్యతలను స్వీకరించారు.

మరో 20 లేక 30 రోజుల్లో ఫ్రెంచి అధ్యక్ష పదవికి ఎన్నికలు జరుగుతాయి. మాజీ విదేశాంగ మంత్రి ఆంద్రే మాల్రాక్స్ పాంపిడో గాలిస్టు అభ్యర్థిగా ఈ ఎన్నికల్లో పోటీ చేయవచ్చునని అనుకుంటున్నారు. ఆయనకు ప్రత్యర్థిగా యమ్. పొహెర్ పోటీచేయవచ్చు.

రిఫరండంలో డిగోల్ ఓడిపోవటం సంభవమేనని గతవారంనుండి ఊహాగానాలు ప్రారంభం అయినాయి. ఓటమిని తప్పించుకోవటానికి గాలిస్టులు సర్వ ప్రయత్నాలు చేశారు.

డిగోల్ ఓడిపోతే ఫ్రాన్స్ సర్వనాశనం అయిపోతుందనే వాతావరణం సృష్టించడానికి యత్నించారు. కాని ఫ్రెంచి ఓటర్లు ఈ ప్రచారాన్ని సరుకు చేయక డిగోల్‌కు ఉద్వాసన చెప్పారు.

దేశీయాంగశాఖ ప్రకటించిన లెక్కల ప్రకారం డిగోల్ ప్రతిపాదనలకు అనుకూలంగా 10 669 015 ఓట్లు (47.18శాతం) కాగా వ్యతిరేకంగా 11,968, 550 (52.87 శాతం) ఓట్లు లభించాయి.

జాతికి క్లిష్టసమయం

రిఫరెండం ఫలితంపై వ్యాఖ్యానించుతూ జాతికి క్లిష్టసమయం ఎదురైనదని" ప్రధాని మురివ్లీ అన్నారు.

అల్లరి జరగవచ్చునని ఆయన భయాన్ని వ్యక్తం చేశారు.

ప్రధానమంత్రి టెలివిజన్ ద్వారా చేసిన ప్రకటనను విన్న వామపక్ష ప్రజా సమాజాలు వీధుల్లోహర్షధ్వానాలు చేశారు. కమ్యూనిస్టు పార్టీ పత్రిక 'లా యూనిటా' కార్యాలయాల ఎదుట వందలాది జనం రిఫరండం ఫలితాల కోసం ఎదురు చూస్తూ గుమికూడారు.

ఫలితం తెలియగానే కొంతమంది. అంతర్జాతీయగీతం ఆలాపించడం ప్రారంభించారు.

పరిపాలన బాధ్యతలను నిర్వహించడానికి తన మంత్రివర్గం అధికారంలో కొనసాగుతుందని ప్రధాని మురివ్లీ అన్నారు.

రిఫరండం ఫలితాలు తనకు తీవ్ర నిరాశ కల్గించాయని చెప్పారు. డిగోల్ ప్రతిపాదనలను తిరస్కరించటంవల్ల రాగల పరిణామాలను, ఫలితాలను ఫ్రెంచిజాతి అనుభవించక తప్పదని అన్నారు.

పోలీస్ బందోబస్తు

అల్లర్లు జరగగలవని భావించిన కేంద్రాల్లో పోలీస్ బందోబస్తు పెద్ద ఎత్తున జరిగింది.

ఓట్లు లెక్కపెట్టటం ప్రారంభం అయిన వెంటనే నుంచీ ప్రతిపక్షానికి హెచ్చు ఓట్లు రావటం మొదలయింది. లెక్కింపు కొనసాగిన కొద్దీ ప్రతిపక్ష మెజారిటీ అధికం అయింది.

బ్యాంకర్ల భయాందోళన

డిగోల్ పరాజయంవల్ల ఫ్రాంక్, పౌండ్ విలువ దెబ్బతినవచ్చునని ఫ్రెంచి బ్యాంకర్లు భయపడుతున్నారు.

రిఫరండం ఫలితం పర్యవసానంగా ప్రపంచ ద్రవ్యవిధానంలో మార్పులు సంభవించవచ్చునని కరెన్సీల మారకం విలువలు మారవచ్చునని అనుకుంటున్నారు.

గత నవంబరులో ఫ్రాంక్ విలువను బలవంతంగా నిలబెట్టిన ఇప్పుడు రాజకీయ, ఆర్థికపరిణామాల పర్యవసానంగా దాని పతనం తప్పదని బ్యాంకింగ్ వర్గాల వారంటున్నారు.

ఏదేమైనా తాత్కాలిక అధ్యక్షులు ఎలెన్ పదవీకాలంలో మార్పులుజరుగక పోవచ్చునని కొందరంటున్నారు.

సెప్టెంబర్‌లో జర్మన్ ఎన్నికల అనంతరం అంతర్జాతీయ ద్రవ్యవిధానంలో మార్పులు తప్పవని స్పష్టంచేస్తున్నారు.

ఫ్రాన్స్ అమెరికా సంబంధాల సందిగ్ధత

డిగోల్ పదవీచ్యుతితో అమెరికా ఫ్రాన్స్‌ల మధ్య సంబంధాలలో సందిగ్ధత ఏర్పడిందని అమెరికా విదేశాంగ శాఖ అధికారులు అన్నారు.

ఇరువురు దేశాల మధ్య ఒప్పందాలు అభివృద్ధికి నక్సన్ ప్రయత్నిస్తుండగా డిగోల్ పోవటం విచారకరమని అన్నారు.

ప్రపంచ ద్రవ్య ఎరిస్థితిని తల్లకిందులు చేసే రాజకీయ సంక్షోభానికి ఫ్రాన్స్ గురికాదనే ఆశాభావాన్ని వీరు వ్యక్తంచేశారు.

కమ్యూనిస్టు పార్టీకి విజయం

రేడియో వ్యాఖ్య

మాస్కో, ఏప్రిల్ 28

ఫ్రాన్స్‌పై ఫ్రెంచి అధ్యక్షుడు [illegible] ప్రచారంగా ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీలోని అతివాద శక్తులకు [illegible] రేడియో మాస్కో స్పష్టంగా [illegible]

మహాసభ నిర్వహణను బలపరుచు మారిరంగరాజు, హనుమదారుల అధికారాన్ని పన్నుని లక్ష్యంతో ఆ సంస్కరణలు శ్రీయుతులు: రెడ్డి, నరల్ డిగోల్ ఓటంగంగాధరరావు, చిట్టబాబు, మాస్కో ప్రాంతరాజు, పాలకవీంద్ర.

సంతోషంగానూ ఎవరు చెందిన ఫ్రెంచి ప్రజా [illegible] ఓటుబడికి యీ ఓటమిని విస్తారు.

ప్రసంగం డిగోల్ రాజీనామాపై ప్రధానమంత్రి పాంపిడో రేడియో ఎట్టి విమర్శ కృష్ణారావు మాతృభంగా ప్రసారం చేసింది.

తైలాంగానికి [illegible] న్‌కు [illegible] పదవీపయ్యు [illegible] విషయంపై [illegible] శ్రీ స్థిరీయ [illegible] కొత్త అశలు [illegible]

బ్రిస్సెల్స్, ఏప్రిల్ 28

డిగోల్ పదవీచ్యుతితో, సీమన్ పోర్టెట్టులో తమ ప్రవేశానికి ప్రధాన అడ్డంకి లొంగిపోవచ్చునని బ్రిటీషువర్గాలలోనూ సంబరపడుతున్నాయి. అట్లాంటిక్ కూటమి తిరిగి బలం పుంజుకోవచ్చునని ఈ వర్గాలు ఆశిస్తున్నాయి.

ఈ రెండుసంస్థలకార్యాలయాలు బ్రిస్సెల్స్

(మిగతా 2 వ పేజీలో)

విజయవాడ మున్సిపల్ ఎన్నికల్లో [illegible] పోలింగ్ కేంద్రానికి [illegible] వృద్ధుడు: ఓటర్లకు ప్రజా సమితి గుర్తులు చూపుతున్న వాలంటీర్లు.

విజయవాడ మున్సిపల్ ఎన్నికల్లో 50 శాతం పోలింగ్

విజయవాడ, ఏప్రిల్ 28

విజయవాడ పట్టణ మున్సిపల్ ఎన్నికలలో నేటి సాయంత్రం 4 గంటలకు మొత్తంపై సగటున 50 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు.

ఉదయం 7 గంటలకు వివిధ వార్డులలో ప్రారంభమైన ఓటింగ్ ఏమంత ఉధృతంగా లేకపోయినప్పటికి 8½ నుండి 10 వరకు అన్ని పోలింగ్ బూత్‌లలోను చక చక పోలింగు సాగిపోయింది.

పోలింగు బూత్‌లకు వెళ్ళే దారులలో వివిధ అభ్యర్థులు తమ ఎన్నికల కార్యాలయాల నిమిత్తం చేయించిన పందిళ్ళ షామియానాలలో ఓటర్లకు ఎండవేడిమినుండి కొంత రక్షణ కల్గింపజేశారు.

దారి పొడవునా ఇరువైపుల యువకులు దాదాపు మహిళలు తమ తమ అభ్యర్థుల చిహ్నాలను చేతబట్టి ఓటి గుకు వెళుతున్న ఓటర్లకుపదేపదే చిహ్నాలను గుర్తుచేయటంలో ఆ ప్రాంతంలో హడావుడి నందనులు ఒకరి గుర్తులపై ఒకరు వేళాకోళం చేయటం నవ్వులతో మంచి రసవత్తరంగా ఉంది.

పోలింగు బూత్ లన్నిటిలోను ఉదయం 8 నుండి 11 వరకు 50 మందివరా ఉన్నట్లు నిలిచి ఉన్నాయి.

కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి శ్రీ వలసాని వెంకటరత్నం మార్క్సిస్టు పార్టీ అభ్యర్థి నక్కను మురాయుధ పోటీ జరుగుతున్న 38 వ వార్డులో మధ్యాహ్నం 12 గంటలకు

[మిగతా 2 వ పేజీలో]

మేదినోత్సవ ప్రత్యేకానుబంధం

మే 1: అంతర్జాతీయ శ్రామిక దినోత్సవ సందర్భంగా ప్రత్యేక వ్యాసాలతో, చిత్రాలతో విశాలాంధ్ర మేదినోత్సవ ప్రత్యేకానుబంధం వెలువడుతుంది.

— సంపాదకులు

శ్రీ బ్రహ్మానందరెడ్డి రాజీనామాచేయాలి

రాజ్యసభలో కమ్యూనిస్టు, ఎస్.ఎస్.పి. సభ్యులడిమాండ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

అంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి రాజీనామా చేయాలని నేడు రాజ్యసభలో కమ్యూనిస్టుపార్టీ, సంయుక్త సోషలిస్టుపార్టీ సభ్యులు డిమాండ్ చేశారు.

సికింద్రాబాద్ - కాచిగూడా సెక్షన్‌లో మార్చి 28 న డామియా ఉస్మానియా స్టేషన్‌లో అసిస్టెంటు స్టేషన్ మాష్టరులను తెలంగాణా ఆందోళనకారులు తరలిపెట్టడాన్ని సభ వరిశీలిస్తుండగా ముఖ్యమంత్రి రాజీనామాను ఆ సభ్యులు డిమాండ్ చేశారు.

తెలంగాణా ప్రాంతంలో మామూలు పరిస్థితుల పునరుద్ధరణకు, రైల్వే ఆస్తిని ధ్వంసం చేయడాన్ని నిరోధించడానికి బ్రహ్మానందరెడ్డి రాజీనామా చేయడం ముఖ్యమని శ్రీయుతులు భూపేష్ గుప్తా (కమ్యూ). రాజ్‌నారాయణ (ఎస్. ఎస్.పి.) చెప్పారు.

రైల్వే ఆస్తుల రక్షణలో రాష్ట్ర ప్రభుత్వాలు రైల్వే అధికారులతో సహకరించుటలో ఒకరాష్ట్ర ప్రభుత్వం విభిన్నమైన పద్ధతులేవీ ఇంతవరకు లేవని మంత్రి చెప్పారు.

తెలంగాణా సమస్యల పరిష్కారానికై ప్రధానికి విజ్ఞప్తి

హైదరాబాదు, ఏప్రిల్ 28

తెలంగాణా ప్రాంత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వి. వాసుదేవరావు ఢిల్లీలో ప్రధానిని కలుసుకొని తెలంగాణా పరిస్థితులపై వివరించినట్లు సమాచార శాఖ నేడిక్కడ విడుదల చేసిన పత్రికా ప్రకటన ద్వారా తెలియవచ్చింది.

తెలంగాణా ప్రజలకు, ఉద్యోగాల కేటాయింపు సమస్యపై చట్టబద్ధమైన, రాజ్యాంగబద్ధమైన సంతృప్తికరమైన పరిష్కారం కనుగొనాలనీ, ప్రణాళిక, అభివృద్ధి అర్థిక పెట్టుబడులు, రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ పరిణామంగా ఏర్పడిన ఉద్యోగాల విషయంలోను, కేంద్ర ప్రభుత్వ వనరుల నుండి పెద్ద ఎత్తున తెలంగాణా ప్రాంతానికి సహాయ పడేందుకు వీలుగా ప్రాంతీయ కమిటీ అధికారాలను హెచ్చించాలనీ ప్రధాని ఇందిరాగాంధీకి సమర్పించిన మెమొరాండంలో వారు తెలియజేశారు.

రాష్ట్ర పరిపాలనకు ప్రస్తుతం అమలుగుతున్న అంబోధన దృష్ట్యా పై పద్యలను తక్షణం తీసుకోవాలనీ, యీ చర్యలు రాష్ట్ర సమైక్యతను, సమగ్రతను పటిష్టవంతం చేస్తాయనీ వారు తెలియజేశారు.

వారు చెప్పిన విషయాలు ప్రధానంగానివి. తెలంగాణా సమస్యలు తక్షణం పరిష్కారం కావాలనిఆందోళన, వారుమరొకతి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

ఇండొనేషియా రాయబారి మద్రాసు రాక

మద్రాసు, ఏప్రిల్ 28

భారత దేశంలోని ఇండొనేషియా రాయబారి శ్రీ అహ్మద్ రజిక్ 5 రోజులపాటు పర్యటించేందుకు, సకీసమేతంగా ఢిల్లీనుండి నేటి మధ్యాహ్నం యిక్కడకు వచ్చారు. ఆయన మే 3న బొంబాయి వెళతారు.

ప్రాంతీయతత్వానికి బలికారాదు

మూర్మగుడా సమైక్యతా సభలో శ్రీ మహేంద్ర ఉద్ఘాటన

హైదరాబాదు ఏప్రిల్ 28

ప్రాంతీయ తత్వంతో శ్రామిక ప్రజలను విచ్ఛిన్నం చేసే ఏ వుద్యమంలోను ప్రజలు బలి పశువులుగా వినియోగ పడరాదని హైదరాబాదు పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కె. యల్. మహేంద్ర విజ్ఞప్తి చేశారు.

మూర్మగుడాలో జరిగిన బహిరంగసభలో మహేంద్ర ప్రసంగించారు.

ఆర్థిక సమస్యలు కారణంగా ప్రజలలో పెంపొందుతున్న అసంతృప్తి, కోపోద్రేకాలను అభివృద్ధివిరోధకులు ఆర్థిక లాభాపేక్షపరులు ప్రాంతీయ తత్వంగా మార్చడానికి ప్రయత్నిస్తున్నారు.

1966 - 67 సంవత్సరంలో అధికార కాంగ్రెసు పార్టీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా బ్రహ్మాండమైన ప్రజా పోరాటాలు జరిగితే, 1968 లో మత రాష్ట్ర సంబంధమైన సమస్యలు, శివసేన ప్రాబల్యం పెంపొందాయని అయిన చెప్పారు.

తెలంగాణాలో జరిగిన అన్యాయాలకు కాంగ్రెసు ప్రభుత్వాలే కారణమనీ. కాని ఆ లోపాన్ని ఆంధ్ర ప్రజలకు వ్యతిరేకంగా నుపయోగించి, తద్వారా ప్రత్యేక తెలంగాణా పున్నమానికి బలం చేకూర్చు తున్నారనీ. కాని యీ పరిస్థితిలో అసలు నేరస్తులు పాలక పార్టీ సురక్షితంగా వుంటోందనీ ఆయన తెలియజేశారు.

తెలంగాణా ప్రజాకాలు, అభివృద్ధి విషయంలో తెలంగాణా ప్రాంతీయ కమిటీకి చట్టబద్ధ అధికారాలు యివ్వడం ద్వారాను, రాజ్యాంగ సవరణల ద్వారా ఉద్యోగ రక్షణలు కల్పించడం ద్వారాను తెలంగాణా ప్రజల్లో అనుమానాలను తొలగించవచ్చును. తెలంగాణాలో శాంతియుత వాతావరణాన్ని అభివృద్ధి పరచడం పట్ల కేంద్రకాంగ్రెసు నాయకత్వానికి వాస్తవంగా ఆసక్తి వున్నట్లయితే ముఖ్యమంత్రిగా శ్రీ బ్రహ్మానందరెడ్డి వ్యవహరించిన వైఖరి దృష్ట్యాను నేడుఆయన అత్యంత తీవ్రంగా అసహ్యించుకోబడుతున్న దృష్ట్యాను ముఖ్యమంత్రి పదవినుండి ఆ పదవిని వెంటనే

(మిగతా 2 వ పేజీలో)



విజయవాడ మున్సిపల్ ఎన్నికల్లో ఒక పోలింగ్ కేంద్రంవద్ద బారులుతీరివున్న ఓటర్లు

కలర్‌లో తీసిన ఔట్‌డోర్ దృశ్యాలు ముచ్చటగావున్నాయి. వేటు సంగీతం చిత్రానికి మరింత వన్నెతెచ్చింది.
— ఆంధ్రపత్రిక

సురేష్ మూవీస్ సమర్పించు
బొమ్మలు చెప్పిన కథ
పత్రికా ప్రశంసలు పొందిన చిత్రం!

తెలుగులో ప్రప్రథమంగా తయారైన గొప్ప సైంటిఫిక్ సస్పెన్స్ చిత్రం ప్రొఫెసర్ విశ్వనాథ్ సత్యం
కంటికి కనిపించని అదృశ్యవంతుని కథ
తప్పక చూడండి!

చదువరులకు సైతం సరికొత్త విజ్ఞాన వికాసాలను కలిగించే సమస్యలతో మనసులను పూయలలుగించే నృత్య సంగీతాలతో సామాన్యులుసైతం మెచ్చగల హాస్య వినోద పోరాటాలతో ఆబాలగోపాలానికి నచ్చగల చిత్రం!

డి.యస్.ఎస్ ఎంటర్‌ప్రైజెస్ సమర్పించు
గండికోట రహస్యం
తప్పక చూడండి
దర్శకత్వం: ఆచి విశ్వనాథాచార్య
నిర్మాత: డి.యస్.రాజు
నేటి 1 విడుదల
ఉదయం గం॥ 9-27 కి-ల
ఆటలతో ప్రారంభం!

శ్రీ మురార్జీదేశాయ్ అవాస్తవ నివేదిక

తనపై క్రమశిక్షణాచర్య తీసుకోవాలన్న నిర్ణయంపై శ్రీ మోహన్‌ధారియా విమర్శ

నేకిరామ్‌నగర్, ఏప్రిల్ 28

నూతన పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరించలేని వయస్సు మళ్ళిన నాయకులు గౌరవప్రదంగా తమ పదవుల నుంచి తప్పుకోవటం మంచిదని, తాను ఆర్థిక వ్యవహారాల కమిటీ సమావేశంలో అన్నానని, కమిటీ సమావేశంలో డిప్యూటీ ప్రధానితో ఘర్షణ పడిన పార్లమెంటు సభ్యుడు శ్రీ మోహన్ ధారియా నేడిక్కడ పత్రికల వారితో అన్నారు.

మీపై క్రమశిక్షణచర్య తీసుకోవాలని కాంగ్రెస్ కార్యవర్గంచేసిన నిర్ణయం గురించి మీ అభిప్రాయం ఏమిటని అడిగిన ప్రశ్నకు తనరకమైన సమాచారం ఏదీ అందలేదని జవాబు యిచ్చారు.

ఒకవేళ ఏదైనచర్యతీసికోవలసివస్తే మురార్జీ దేశాయి మీదనే ఆ చర్య తీసుకోవలసివుం టుందని అన్నారు. అధ్యక్ష స్థానంలో వున్న మురార్జీ, ప్రజాస్వామిక,పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధంగా వ్యవహరించారని తెలిపారు.

తనకీ,మురార్జీకి జరిగిన వాగ్యుద్ధం గురించి చెబుతూ. కార్యవర్గానికి మురార్జీ యిచ్చిన రిపోర్టు వాస్తవంలో కూడినది కాదని అన్నారు.

'బ్యాంకులపై సామాజిక కంట్రోలు నియమం' ఎలా విషయం అయింది తాను వివరిస్తుండగా అనవసరంగా మురార్జీ మధ్యన జోక్యం చేసుకొని తనకి అవరోధం కల్గించారని చెప్పారు. జాతీయ సరవతి సంస్థ, రిజర్వుబ్యాంక్ డైరెక్టర్లుగా 'సామాజిక కంట్రోలు అంటే' నమ్మకం లేని వ్యక్తులు నియమింపబడ్డారని చెపుతున్నప్పుడు కూడా మురార్జీ అడ్డుపడ్డారని తెలిపారు.

దళ సూత్ర పథకానికి కొంతమంది కాంగ్రెసు నాయకులు వ్యతిరేకమని తనన్నమాటలు వాస్తవంకాదని మురార్జీ వాదించారని అన్నారు.

రాజకరణాల రద్దును తానువ్యతిరేకిస్తానని పాటిల్ చేసిన ప్రసంగాన్ని అప్పుడు తాను సమావేశం దృష్టికి తెచ్చానని అన్నారు.

శ్రీ ధారియా యింకా యిలా అన్నారు.

"నేను నూటిగా జవాబులు చెప్పటంకూచి బహుశా మురార్జీ కంగారు పడి, నాకిచ్చిన వ్యవధి అయిపోందన్నప్రకటించారు

ఇంకా కొద్దిసేపు దైము యివ్వవలసిందిగా నేనుచేసిన అభ్యర్థనను మురార్జీ తిరస్కరించారని, దళ సూత్ర పథకం అమలుకు బహుశా మహాంతవలసిన వ్యక్తిని ప్రధాన స్థానంలో కూర్చో పెట్టడం సబబుగా లేదని అప్పుడు నేను విమర్శించాను.

న్యాయశాఖ మంత్రికి కార్యదర్శికి మర్షణ! రాజ్యసభలో ప్రస్తావన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

న్యాయశాఖ కార్యదర్శి, న్యాయశాఖ డిప్యూటీ మంత్రి మహ్మద్ యామీన్ సలీమ్‌కు మధ్య జరిగిందని చెప్పబడుతున్న ఘర్షణ గురించి ప్రస్తావించటానికి కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్ గుప్తా యస్. యస్. పి. సభ్యుడు శ్రీ రాజ్‌నారాయణ్‌లు ఈరోజు రాజ్యసభలో ప్రయత్నించారు.

న్యాయశాఖ డిప్యూటీ మంత్రిని, ఆశాఖ కార్యదర్శి అవమానపర్చిన సంగతి యదార్థమేనా? అని సభ్యులు న్యాయమంత్రి శ్రీ గోవిందమీనన్‌ను ప్రశ్నించారు.

సభ్యుల ప్రశ్న అసంబద్ధమైనదని మంత్రి అన్నారు. మంత్రి సూచనతో సభాధ్యక్షులు ఏకీభవించారు.

హెలికాప్టర్ ప్రమాదంలో

బొలీవియా అధ్యక్షుని దుర్మరణం

లాపాజ్, ఏప్రిల్ 27

బరూరో సమీపంలో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో బొలీవియా అధ్యక్షులు రెనెబరేంటోస్ మృతిచెందారని సర్వసైన్యాధ్యక్షుడు నేడు ప్రకటించారు.

హెలికాప్టర్‌పై అధ్యక్షులు ఒక వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించుతుండగా ఈ దుర్ఘటన జరిగింది.

విద్యుత్ తీగలకు హెలికాప్టర్ తగిలి చిక్కుకటంతో ఈ ప్రమాదం జరిగింది. గత వారం నుంచి తీయర వ్యవసాయ క్షేత్రాల ఎంపర్శన జరుపుతున్నారు.

1964 లో బొలీవియాలో పెద్దఎత్తున జరిగిన అల్లర్ల అనంతరం బరెంటోస్ దేశాధ్యక్షుడుగా అధికారానికి వచ్చారు.

అనేక సార్లు జరిగిన హత్యా ప్రయత్నాల నుండి తప్పించుకున్నారు.

ఆధ్యక్షుని మరణవార్త తెలియగానే ఉపాధ్యక్షుడు లూయిస్ అడాల్ఫో అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు.

కాంగ్రెసుపార్టీ ఆర్గనైజేషనల్ ఎన్నికలు వాయిదా

నేకిరాయ్‌నగర్, ఏప్రిల్ 28

ఈ సంవత్సరం జరగవలసివున్న కాంగ్రెసుపార్టీ ఆర్గనైజేషనల్ ఎన్నికలను వచ్చే సంవత్సరానికి వాయిదా వేయాలని కాంగ్రెసు వర్కింగ్ కమిటి నిర్ణయించింది. కాంగ్రెసు వర్కింగ్ కమిటీ 4గం నిమిషాల సమావేశానంతరం ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ మాట్లాడుతూ వర్కింగ్ కమిటీ రెండు అంశాల వలన ఎన్నికలను వాయిదా వేయాలని నిర్ణయించిందని తెలిపి చేశారు. పాటిల్ పునర్వ్యవస్థీకరణ కమిటీ నివేదిక ఆధారంగా కొత్తనిబంధన ప్రకారం ఎన్నికలు జరపాలను కొనటం ఒక కారణమని అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల హడావుడిలో 1971 లో పార్టీ ఎన్నికలు జరపటం బాగుండదనే ఉద్దేశంకూడా మరో కారణమని శ్రీ సాదిక్ అలీ తెలియచేశారు.

ఈ సంవత్సరం ఎన్నికలు జరిపితే వచ్చే ఎన్నికలు 1971 లో జరపవలసివుంటుంది.

కాంగ్రెసులో చీలికను ఆపండి

తమిళనాడు సభ్యురాలి ప్రసంగం

నేకిరామ్‌శర్మనగర్, ఏప్రిల్ 28

కాంగ్రెసును పునరుజ్జీవింప జేయడానికి తమిళనాడు ప్రతినిధి ఒకరు మహాసభలో సలహా యిచ్చారు.

పెరిగిపోతున్న కాంగ్రెసేతర ఐక్యసంఘటనల బలాన్ని బద్దలుకొట్టే రాజకీయ ఎత్తుగడలను కాంగ్రెసు రూపొందించాలని ఆ సభ్యురాలు సూచించారు. మనలో మనం ముందు ఐక్యసంఘటన నిర్మించుకుందాం అని ఆమె సలహా యిచ్చారు.

అస్పృశ్యత నిర్మూలనకు ప్రధాని హామీ

అస్పృశ్యతను నిర్మూలించేందుకు కాంగ్రెసు ప్రయత్నిస్తుందని ప్రధాని ఇందిరాగాంధి తనను కలుసుకున్న హర్యానా హరిజన ప్రతినిధి వర్గానికి హామీ నిచ్చినట్లు తెలుస్తుంది.

21 మంది సభ్యులు గల హరిజనప్రతినిధి వర్గం శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకుని ఒక మెమోరాండాన్ని సమర్పించారు.

భూవసతిలేని హరిజనులకు భూమి యివ్వబడుతుందని ఆమెహామీనిచ్చారని ప్రతినిధి వర్గాల ద్వారా తెలుస్తున్నది.

దక్షిణాఫ్రికా ప్రతినిధి ప్రసంగం

దక్షిణాఫ్రికాలో స్వాతంత్ర్యం కొరకు సాగుతున్న పోరాటాన్ని కాంగ్రెసు బలపరచినందుకు దక్షిణాఫ్రికా జాతీయ కాంగ్రెసు ప్రతినిధి శ్రీమతి క్రేసి గిన్వాలా కాంగ్రెసు నాయకులకు తన కృతజ్ఞత తెలిపారు.

ఆమె ప్రత్యేక ఆహ్వానంమీద కాంగ్రెసు మహాసభలో పాల్గొంటానికి వచ్చారు.

అదివంత కష్టమైనా తుదికంటా తమ పోరాటం కొనసాగిస్తామని ఆమె అన్నారు. దక్షిణ ఆఫ్రికాలోని అనేక ప్రాంతాలతో పోరాటాల వల్ల అత్యయిక పరిస్థితి ప్రకటింప బడినట్లు ఆమె చెప్పారు.

భారతజాతి నుండి తాము ఉత్సాహాన్ని పొందుతూ వుంటామని భారతీయుల సహాయం కొరకు మేము ఎదురుజూస్తు వుంటామని ఆమె అన్నారు.

కాంగ్రెసు ప్రతినిధుల హాజరు తగ్గుదల

72వ కాంగ్రెసు మహాసభలకు 4వేల మంది ప్రతినిధులు రావలసి యుండగా 1750 మంది హాజరు కావడం కాంగ్రెసు నాయకత్వంపై కాంగ్రెసు కార్యకర్తలుండే అసంతృప్తే కారణమని భావింపబడుతోంది.

816 మంది ఎ. ఐ. సి. సి. సభ్యులకుగాను 438 మంది మాత్రం హాజరైనారు.

వందిరులలో జనాలు హెచ్చుగా కన్పించ లేదు. పెండాల్ నిర్మాణాన్ని తగ్గించడం వల్ల ప్రజలు ఎక్కువమంది రాలేదని నాయకులు చెబుతున్నారు.

కాంగ్రెసు మహాసభలు సమాప్తి

నేకిరామ్‌నగర్, ఏప్రిల్ 28

అఖిలభారత కాంగ్రెసుపార్టీ 72 వ సర్వసభ్యసమావేశం రాజకీయ నివేదిక ఆమోదంతోనే డిక్కడ ముగిసింది.

1972 ఎన్నికలల్లో యితర పార్టీలతో పొత్తుచేసు కుదుర్చుకోరాదని తీర్మానంలో పేర్కొనటం జరిగింది.

ఈ రోజు తిరిగి రాజకీయ నివేదికపై చర్చలో పాల్గొన్న ప్రతినిధులు కాంగ్రెసు పార్టీ బలహీనతల నివారణకు సభ్యులు అనేక సూచనలు చేశారు.

రాష్ట్రాల ఆర్థిక పునర్వ్యవస్థీకరణ జరగాలని అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప చేసిన సూచనను శ్రీ ఆర్. యస్. సాన్వాల్ (ఉత్తరప్రదేశ్) బలపరిచారు. యువజన కాంగ్రెసు బాగా పనిచేయాలని అన్నారు.

యువజన సమస్యలపైరాజకీయ నివేదికకు అధిక ప్రాముఖ్యతను యివ్వాలని సాన్వాల్ అన్నారు.

అస్పృశ్యత సమాజానికి పెద్ద ప్రమాదం తెచ్చిపెట్టిందని, అస్పృశ్యతనివారణకు విరామ మెరుగని పోరాటం జరపాలని శ్రీమతి బుద్ధేశ్వరిదేవి (అస్సాం) అన్నారు.

కాంగ్రెసు అధిష్ఠానవర్గం నిర్మాణానికి సంబంధించి అధికారాన్ని కోల్పోయిందని, అందువలన అరమ్యమైన రూపంలో ప్రమాదకరమైన రాజకీయత ఏర్పడిందని శ్రీ ప్రేమ్‌సింగ్ ప్రేమ్ (పంజాబ్) అన్నారు. కొన్ని రాష్ట్రాలలో అధికారంలో వున్న ప్రజాతంత్ర వ్యతిరేక పార్టీలకు ఎటువంటి అవకాశం యివ్వరాదు బలమైన కేంద్రం వుండాలని అన్నారు.

కందిమల్లయ్యపల్లె పోలీసు కాల్పుల్లో 10మంది మృతి

మరో నలుగురు పోలీసుల మరణం

హైదరాబాద్, ఏప్రిల్ 27

కడపజిల్లా సోమారెడ్డిపల్లి శివారుగ్రామం కందిమల్లయ్యపల్లెలో జాతర జరుగుతుండగా తలయెత్తిన కొట్లాట సందర్భంగా పోలీసులు నేడు కాల్పులు జరిపారు. 10 గురు వ్యక్తులు మరణించినట్లు తెలుస్తున్నది.

అంతకు ముందు పోలీసులకు కొందరు వ్యక్తులకు జరిగిన సంఘర్షణలో నలుగురు పోలీసులు మరణించినట్లుతెలుస్తున్నది.

ఆ గ్రామంలో జరుగుతున్న బోలేరమ్మ జాతరలో కొంతమంది జంతు బలి యివ్వబోతుండగా పోలీసులు అటకాయించారు. కోడిని కొందరు వ్యక్తులు కోపోద్రిక్తులై పోలీసులపై దాడిచేసారు. గుంపును చెదరగొట్టటానికి పోలీసులు కాల్పులు జరిపారు.

జిల్లా పోలీసు సూపరింటెండెంటు, పలువురు పోలీసులు గాయపడినట్టు పోలీసుల కథనం.

ఇంకా పూర్తి వివరాలు అందలేదు.

కాశీపూర్ ఘటనల విచారణకు కేంద్రం వెనుకడుగు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

కాశీపూర్ కాల్పుల విచారణను వచ్చిన బెంగాల్ ప్రభుత్వం సహకరించనట్లయితే, విచారణకు బలవంతం చేయటం జరగదని కేంద్ర రక్షణశాఖా స్టేట్ మంత్రి శ్రీ యస్. యస్. మిశ్రా నేడు రాజ్యసభలో చెప్పారు.

అంతకు ముందు కమ్యూనిస్టు నాయకులు శ్రీభూపేష్ గుప్తాసావధాన తీర్మానాన్ని ప్రవేశపెడ్తూ వచ్చిన బెంగాల్ ప్రభుత్వంలో సంప్రదించకుండా కేంద్రం దర్యాప్తు తీసుకుంటుందని విమర్శించారు. కేంద్రప్రభుత్వం నియమించిన విచారణ కమిషన్‌కు బెంగాల్ ప్రభుత్వం సహకారం యివ్వకపోతే వచ్చునని ఆయన అన్నారు.

లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యుల సూచన ప్రకారం విచారణ కమిషన్ ఏర్పాటు చేయటం జరిగిందని శ్రీ మిశ్రా అన్నారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ సహకారాన్ని కోరతాం. సహకారాన్ని యివ్వనట్లయితే విచారణకు బలవంతం చేయం అని శ్రీ మిశ్రా అన్నారు

డిగోల్ రాజీనామాపై వ్యాఖ్యలు

(1 వ పేజీ తరువాయి)

లోనే వున్నాయి.

బ్రిటన్ కామన్ మార్కెట్‌లో ప్రవేశించకుండా డిగోల్ రెండు దపాలు అడ్డుకున్నారు. తాత్కాలిక అధ్యక్షుడుగా వచ్చిన నాహరే బ్రిటన్‌ను బలపర్చే వ్యక్తి అని బ్రిటన్ అధికారి ఒకరు అన్నారు.

పోలీసులతో డిగోల్ వ్యతిరేకుల ఘర్షణ

పారిస్, ఏప్రిల్ 28

రిఫరెండం తిరిగిరాలు రాగానే డిగోల్‌వ్యతిరేక ప్రదర్శకులు లాటిన్ క్వార్టర్లో పోలీసులతో ఘర్షణలు పడ్డారు.

అయితే ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదు.

డిగోల్ వ్యతిరేక ప్రదర్శనలు ప్లాకాక్స్ చేంజి కార్యాలయం అద్దాలు పగలగొట్టారు.

సొర్బొన్ విశ్వవిద్యాలయం వద్దకూడా పోలీసులు - యువకుల మధ్య ఘర్షణలు జరిగాయి.

అంతకు ముందు డిగోల్ అనుకూలురు కారుల్లో పోతుండగా పారిస్ వీధుల్లో వేలాది విద్యార్థులు యువకులు 'గుడ్‌బై' డిగోల్ అంటూనేగేలు చేశారు.

ఫ్రాన్స్ న్యాయశాఖా మంత్రి రాజీనామా

పారిస్, ఏప్రిల్ 28

ఫ్రాన్స్ న్యాయశాఖామంత్రి రెనే కాపిటెంట్ నేడు తన మంత్రిపదవికి రాజీనామా యిచ్చారు. డిగోల్ రిఫరెండం ఓడిపోయిన తర్వాత రాజీనామా ఇచ్చిన వారిలో ఈయనే ప్రథముడు.

బంగారం ధర పెరుగుదల

జనరల్ డిగోల్ రాజీనామా వర్తమానంగా, నేడు గత 21 సంవత్సరాలలో లేని విధంగా బంగారం ధరలు పెరిగిపోయాయి.

ప్రాంతీయ తత్వాలకు బలికారాదు

(1 వ పేజీ తరువాయి)

గించాల్సివుంది.

చేసిన వాగ్దానాలను భంగపరచడం, అన్యాయాలుచెయ్యడం కాంగ్రెసుప్రభుత్వ చరిత్ర అనీ, అందుచేత అతివాద, ప్రజాస్వామ్య శక్తులచేనుక ప్రజలు కేంద్రీకృతంకావాలనీ మహేంద్ర విజ్ఞప్తిచేశారు.

1967 లో ప్రభుత్వోద్యోగుల వీరోచిత సమ్మెఅనంతరం బ్రహ్మానందరెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రభుత్వోద్యోగులను చీల్చడానికి, వారిలో ప్రాంతీయ తత్వాలను రెచ్చగొట్టారు. ప్రస్తుత ప్రమాదకర స్థాయికి అప్రాంతీయ తత్వాలుఅభివృద్ధిచెందుతాయనిఊహించి వారికి అవ్యక్తు తెలియివుండకపోవచ్చు.

అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడవలసిందిగాను, ప్రాంతీయ తత్వతరతరతర సంకుచిత దృక్పథంతో గ్రామీణ ప్రజలను విచ్ఛిన్నంచేసే ఏ తత్వమానికి బలి పకవు గారాదనీ ప్రజలకు ఆయనవిజ్ఞప్తి చేశారు, సభకు శ్రీ బషీర్ అహమ్మద్ అధ్యక్షత వహించారు.

నేపాల్‌లో పారిశ్రామికశాంతి

కాట్మాండ్, ఏప్రిల్ 28

కార్మిక అశాంతివల్ల నేపాల్ పారిశ్రామిక కార్యకలాపాలు స్తంభించి పోయాయి. ప్రత్యేకంగా ప్రధాన పారిశ్రామిక పట్టణం బిరత్ నగర్ మొత్తం పరిశ్రమలు స్తంభించిపోయాయి.

బోనస్ చెల్లింపు, యింకా యితర సమస్యలపై అనేక ప్రాంతాలలో సమ్మెలు కొనసాగుతూనే వున్నాయి.

కార్మిక, పరిశ్రమ, ప్రభుత్వ ప్రతినిధులతో ఉన్నతాధికార కమిటీని ఏర్పాటు చేయవలసిందిగా నేపాల్ వాణిజ్య మండలి నేడు డిమాండ్ చేసింది.

కనీస వేతనాలను ప్రవేశపెట్టవలసిందిగా కోరుతూ, అందుకుగాను కాల పరిమితి యిస్తూ నేపాల్ కార్మికుల సమన్వయ కమిటీ అల్టిమేటమ్ యిచ్చింది. లేనట్లయితే కార్యాచరణకు దిగవలసి వస్తుందని కమిటీ హెచ్చరించింది.

విద్యార్థులలో కూడా అశాంతి చెలరేగే అవకాశాలు కనబడుతున్నాయి. రవాణా సౌకర్యాలు కలిగించాలనికోరుతూ నిన్న ప్రభుత్వ యూనివర్సిటీ విద్యార్థులు సమ్మెజేశారు. గుప్తా సమస్యపైకూడా వారు ప్రదర్శనలు జరుపుతున్నారు.

విజయవాడ ఎన్నికలు

(1 వ పేజీ తరువాయి)

ఓట్లు పోలు అయాయి. దాదాపు 4 వేల ఓట్లు ఉన్నాయి. 36 వ వార్డులో 1560 ఓట్లు పోలయ్యాయి.

విరామ సమయంవరకు అన్నివార్డులలో కన్నాకి 2 వ వార్డులో అతి హెచ్చు శాతం ఓట్లు పోలైనట్లుగా కన్పిస్తున్నది. ఈ వార్డులో పట్టణ అభివృద్ధిసమితి, కాంగ్రెస్ నడుమ ముఖాముఖి పోటీ జరుగుతుంది. ఈ వార్డులో విరామ సమయంవరకు 60 శాతం ఓట్లు పోలయ్యాయి.

కొన్ని వార్డులలో 25 నుండి 30 శాతం వరకు మాత్రమేవిరామ సమయానికిపోలింగ్ జరిగింది. అక్కడ మధ్యాహ్నం పుంజుకో వచ్చునన్ని అభ్యర్థులు అభ్యర్థుల ప్రతినిధులు తెలియపరిచారు. మిగిలిన అన్ని వార్డులలోను దాదాపు నూటికి 35 నుండి 40 మధ్యలో ఓట్లు పోలైనాయి.

విజయవాడ అంతటా పేనర్లు జండాలతో కళకళలాడుతూవుండగా, నడిచి పోలింగ్ బూత్‌లకు వచ్చి తమ ఓటు వినియోగించుకోలేని వృద్ధులకు బలహీనులకుమాత్రమే గాక, మహిళలు తదితరులకు కూడ పోలింగ్ స్టేషన్లకు తెచ్చేందుకు వివిధ వార్డులలో వివిధ అభ్యర్థులు ఏర్పాటు చేసిన రిక్షాలు, కార్లు జీపులు రోడ్లన్నిటా తిరుగుతూ హడావుడి చేస్తున్నాయి.

విజయవాడలో ఓటు ఉండి ప్రస్తుతం ఎదోవనులపై ఇతర పట్టణాలకు వెళ్ళినవారు కొందరు తమ ఓటుహక్కు వినియోగించుకొనేందుకు వచ్చారు. పట్టణంలోని హోటళ్ళన్నీ ఓటర్లు తాను అభ్యర్థుల కార్యకర్తలతోను కిటకిటలాడుతున్నాయి. ఈ రోజు రిక్షాలు, సోడాకొట్లకు మంచి గిరాకీ అయినరోజని ఒక రిక్షా కార్మికుడు విశాలాంధ్ర విలేకరితో అన్నారు.

నేడు విరామసమయం వరకు ఓటింగ్ చాలా 'డల్'గా ఉన్నదని అయితే శాతం వివరాలు తెలుపలేమని మున్సిపల్ అధికారులు తెలియపరిచారు.

నేటిసాయంత్రం 4 గంటకు తిరిగిపోలింగ్ ప్రారంభమైంది. 5 గంటలవరకు జరుగుతుంది.

రేపు (29 వ తేదీ) లెక్కింపు జరుగుతుంది. రేపే ఫలితాలుకూడా ప్రకటిస్తారు.

గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్ ఏర్పాటు

లోక్‌సభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్‌ను ఏర్పాటుచేయడానికి ప్రభుత్వంయోచిస్తున్నట్లు సీపీఐ సభ్యుడు విద్యుత్ శక్తి సహాయ మంత్రి సిద్ధేశ్వర్ ప్రసాద్ లిఖిత పూర్వకంగా నేడు లోక్‌సభలో చెప్పారు.

ఈ కార్పొరేషన్ గ్రామీణ విద్యుదీకరణ పథకాలకు ఆర్థిక వనరులను ఉన్నతం.

సోషలిస్టు శక్తుల సంభాషణలు

పి. యస్. పి. సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

జాతీయత, ప్రజాస్వామ్యంలో విశ్వాసంతో సోషలిజం కొరకు కలిసి పనిచేయగల శక్తులన్నింటిమధ్య సంభాషణలు ప్రారంభం కావాలని ప్రజా సోషలిస్టుపార్టీ సహాయ కార్యదర్శి శ్రీ సురేంద్రమోహన్ నేడు కోరారు.

కాంగ్రెస్‌లోని కొన్ని వర్గాలు, సంయుక్త సోషలిస్టుపార్టీ, కమ్యూనిస్టు పార్టీ, ఈ సంభాషణలో పాల్గొన గలవన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

పాక్ ఆరోగ్యశాఖ కార్యదర్శి రాజీనామా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

పాకిస్తాన్ ఆరోగ్య, కార్మిక, సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి డబ్ల్యు. ఎ. షేక్ నేడు పదవీ విరమణ చేసినట్లు రేడియో పాకిస్తాన్ తెలియజేసింది.

గత రెండు రోజుల్లోను పదవీ విరమణ చేసిన వారిలో యీయన రెండవవాడు. హోం, కాశ్మీర్ వ్యవహారాలశాఖ కార్యదర్శి గత శుక్రవారం పదవీ విరమణ చేశారు.

కొయ్నావద్ద 12 సార్లు భూకంపన

బొంబాయి, ఏప్రిల్ 28

నిన్న ఉదయం 7.30 గంటల వరకు గత 24 గంటలలోను కొయ్నావద్ద భూమి 12 సార్లు కంపించినట్లు రికార్డు చేశారని నేడిక్కడ పోలీసులు తెలియ జేశారు.

1967 డిసెంబరు 11 వ తేదీన భూకంపం సంభవించిన అనంతరం ఒకే రోజున ఇన్ని సార్లు భూమి కంపించడం యిదే ప్రథమం.

నిన్న సంభవించిన కంపనలవల్ల ఆస్తి గాని, ప్రాణానికాని ఎటువంటి ప్రమాదం సంభవించలేదు.

మింట్ సిబ్బంది యూనియన్‌కు రిజిస్ట్రేషన్

హైదరాబాద్, ఏప్రిల్ 28

హైదరాబాదు మింట్ స్టాఫ్ యూనియన్ (చిల్కలగూడ) నేడు రిజిస్టర్ చేయించబడింది. శ్రీయుతులు కె. కాంతయ్య యూనియన్ అధ్యక్షులు. కె. వెంకటేశ్ ప్రధాన కార్యదర్శి.

రైల్వేమంత్రితో హుడా రాజ్యసభలో

అవసరమైతే అరోపణలు

గుంటకు ప్రమోషను

గుంటు గ్రేడ్‌లను పెం

రాజ్యసభలో సభ్యులు తీవ్రంగా విమర్శించారు

అమాయకులైన జరగకుండా చూడవలసి శ్రీ వి. వి. గిరి, రైల్వే మోషను కోరారు. సభ్యు పరిశీలించవలసిందిగా శ్రీ కోరారు

సాధారణంగా నిజాయితీ అవసరమైతే వదుడు అని నిరూపిం సీరియస్‌గా లేదు ప్రధాన రణంగా ఎటువంటి అభిప్రాయం మంత్రి శ్రీ పరమేశ్ మోషన్ అన్నా

గత సంవత్సరం జనవరి 1 వ తే 68 ఫిబ్రవరి 28 వ తేదీవరకు జరిగిన రైలు ప్రమాదాలలో 2357 మంది మృతి చెందారు. వీరిలో 37 మంది రైల్వే ఉద్యోగులున్నారు.

రైల్వే మంత్రి శ్రీ రామ్‌సుభగ్ సింగ్ నేడు రాజ్యసభలో పై విషయాన్ని తెలియ జేశారు.

ఈ ప్రమాదాలవల్ల రు. 1 635. 378 విలువగల రైల్వే ఆస్తులు ధ్వంసమైనట్లు ఆయన తెలియజేశారు.

నాడియా జిల్లాలోని అడవి ప్రాంతంలో అనుకోని రీతిగా అన్నయపాకీ మీట నొక్కిన కారణంగా 18సంవత్సరాల బాలుడు తంపట కొట్టాడు.

తమిళనాడు మున్సిపల్ ఎన్నికల ఫలితాలు

కాంగ్రెస్ ఘోర పరాజయం

ఇప్పటికి 35 పట్టణాలు డి.యమ్.కె తదితర పార్టీల కైవశం: 8 పట్టణాల్లో మాత్రమే కాంగ్రెస్ గెల్పు

మద్రాసు, ఏప్రిల్ 28

తమిళనాడు మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెసుపార్టీ ఘోరపరాజయం పొందింది. ఇంతవరకు ఫలితాలు ప్రకటించిన 72 మున్సిపాలిటీలలో ఎనిమిదిమాత్రమే కాంగ్రెస్‌కు దక్కాయి. ఎన్నికలకు ముందు 39 మున్సిపాలిటీలు కాంగ్రెస్‌అధిపత్యంలో వున్నవి.

వరిశాలు ప్రకటించిన 72 మున్సిపాలిటీలలో 19 డి. యం. కె. కి లభించాయి. మరికొన్ని ఇతర పార్టీలతో కలసి డి. యం. కె. ఏర్పరిచిన ఐక్య సంఘటన సహాయంతో మరో 16 మున్సిపాలిటీలలోకూడా డి. యం. కె. కి మెజారిటీ లభించింది.

29 మున్సిపల్ కౌన్సిల్స్‌లో ఏ ఒక్క పార్టీకి మెజారిటీ రాలేదు.

రాష్ట్రంలోని 84 మున్సిపాలిటీలలో 78 కి ప్రస్తుతం ఎన్నికలు జరిగాయి.

కరుణానిధి ప్రశంస

మున్సిపల్ ఎన్నికలలో డి యం. కె. విజయంపట్ల ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి హర్షంప్రకటించారు.

ప్రజల్లో అత్యధికభాగం తన పార్టీపట్ల విశ్వాసంకలిగివున్నదని మున్సిపల్ ఎన్నికలు రుజువుచేశాయని ఆయనఅన్నారు. నాగర్‌కోయిల్, పుదుకోట్టయ, కంజీవరం, తంజావూరు పట్టణాల్లో ప్రత్యేకించితనకు సంతోషం కలిగిందన్నారు. ఆ మున్సిపాలిటీలను కాంగ్రెసునుండి డి. యం. కె కి దక్కించుకున్నది.

తనకు పౌరసన్మానం చెప్పడానికి తిరస్కరించిన తంజావూరు మున్సిపల్ కౌన్సిల్ ఇప్పుడు తన పార్టీ అధిపత్యం కిందకు వచ్చిందన్నారు.

శ్రీరంగం మున్సిపాలిటీ

శ్రీరంగం మున్సిపల్ కౌన్సిల్‌కు ఎన్నికైన క్రొత్త సభ్యులు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధిని కలుసుకొని పుష్పమాలం కృతజ్ఞత చేశారు.

ముస్లింలీగ్ మున్సిపాలిటీ

24 మంది సభ్యులున్న వేళాపాళయం మున్సిపాలిటీ కౌన్సిలును ముస్లింలీగ్ ఏర్పరచగల అవకాశం లభించినదని

మున్సిపల్ కౌన్సిల్‌కు 12 సీట్లు డి. యం. కె. 4 జనతాపార్టీ, 4 సీట్లు ఇండిపెండెంట్ లకు లభించాయి.

ఉక్కుకర్మాగారాల యాజమాన్యంపై రావిరాయ్ విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

పబ్లిక్ రంగంలోని ఉక్కుకర్మాగారాలు ఎంత ఆడంబరంగా పనిచేస్తున్నాయో వాటి యాజమాన్యం ఎంత దివాళా కోరగావున్నదో వివరిస్తూ యస్. యస్. పి. నాయకుడు శ్రీ రావిరాయ్ నేడు లోక్‌సభలో ఉక్కు మంత్రిత్వశాఖ ఆర్థిక కేటాయింపులపై మాట్లాడుతూ విమర్శించారు

దరిద్ర యాజమాన్యం, దుర్వ్యయాల వల్ల జాతీయతా భావాలే దెబ్బతిన్నాయని ఆయన చెప్పారు. ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ కంపెనీపై వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు జరపవలసిందిగా ఆయన కోరారు.

కార్మికులు పోటీపడి పనిచేస్తేనే పబ్లిక్ రంగంలోని ఉత్పత్తులు పెరుగుతాయని అమర్‌సింగ్ సైగల్ (కాం.) చెప్పారు. యాజమానులుగా కార్మికులను వినియోగించుకోవాలను కార్మికులకు సంపట ద్వారా చురుగ్గా పని సాగుతుందని ఆయన చెప్పారు.

గంధకం లేకుండా ఎరువులు

లోక్‌సభలో మంత్రి చెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

గంధకం లేకుండా ఎరువులను ఉత్పత్తి చేసే విధానాన్ని సింద్రీ ఎరువుల ఫ్యాక్టరీ పరిశోధకశాఖ కనుగొన్నట్లు నేడు లోక్‌సభలో పెట్రోలియం, రసాయనాలశాఖ స్టేట్ మంత్రి శ్రీ డి. ఆర్. చావన్ చెప్పారు.

ఆ విధానం యింకా ప్రాయోగికస్థాయిలో వుందని శ్రీ సురాజ్‌భాన్ ప్రశ్నకు సమాధానం యిస్తూ మంత్రి చెప్పారు ధాన్యరావు ఎరువుల ఉత్పత్తిలో గంధకానికి ప్రత్యామ్నాయం కనిపెట్టడానికి అన్ని విధాలకృషి చెయ్యటం జరుగుతుందని ఆయన చెప్పారు.

ఎ. ఐ. సి. సి. లో అధికంగా ఆకర్షించిన రైల్వే ప్రదర్శన

నేకిరామ్‌నగర్, ఏప్రిల్ 28

72వ జాతీయ కాంగ్రెస్ సమావేశాలసందర్భంగా యిక్కడ పారిశ్రామిక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ప్రదర్శనలో భారతీయ రైల్వేల విభాగం అధిక సంఖ్యలో ప్రజలను ఆకర్షించింది.

దేశంలోకెల్ల అధిక వేగంతో ప్రయాణం చేసే రాజధాని ఎక్స్‌ప్రెస్, ఆటోమాటిక్ సిగ్నలింగ్ సిద్ధం రైల్వే ఎంజిన్‌లోని ప్రత్యేక ఆకర్షణలు.

జాతీయ అభివృద్ధి మండలి సమావేశ వివరాలు

పార్లమెంటుకు సమర్పించాలని శ్రీ భూపేష్ గుప్తా డిమాండ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

ఇటీవల జరిగిన జాతీయ అభివృద్ధిమండలి సమావేశ వివరాలను పార్లమెంటుకు సమర్పించాలని రాజ్యసభలో కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా నేడు డిమాండ్ చేశారు.

చతుర్థ ప్రణాళిక ముసాయిదాను రాష్ట్ర ప్రభుత్వాలు ఆంగీకరించినట్లు ఒక అభిప్రాయాన్ని సృష్టించేందుకు కేంద్రం ప్రయత్నించిందనీ, కాని ప్రణాళిక మూల విధానాన్ని వదులుకుని ముఖ్యమంత్రులు విమర్శించారనీ, అందుచేత జాతీయ అభివృద్ధి మండలి సమావేశ వివరాలను ప్లానింగ్ కమిషన్ సమర్పించక తప్పదనీ ఆయన తెలిపార

ధవళేశ్వరంవద్ద ఆనకట్టకు బీటలు

బ్యారేజి నిర్మాణానికై ఐక్య కార్యాచరణ: తూర్పుగోదావరిజిల్లా రైతు మహాసభపిలుపు

అంబాజీపేట, ఏప్రిల్ 27

గోదావరి నదిపై ధవళేశ్వరం వద్దగల ఆనకట్ట బీటలు వారింది. ఏ క్షణాన్నైనా ఆనకట్ట కూలిపోయి రైతాంగానికి ముప్పువాటిల్లే పరిస్థితిపుంది. బ్యారేజి నిర్మాణానికి పూనుకోవలసిందిగా ప్రభుత్వానికి చేసినవిజ్ఞప్తులు చెవిటివానిముందు శంఖూదినట్లున్నాయి. బ్యారేజికిగాను రైతులనుండి ప్రథమ ఫసలీవసూళ్ళుకూడా చేయబడినా సాంకేతిక ఆమోదం పొందలేదని తెలుస్తూంది. పరిస్థితితీవ్రతను గుర్తించని ప్రభుత్వానికి విజ్ఞప్తులవలన ప్రయోజనంలేదు. రైతాంగమంతా సమైక్యతతో పోరాటం సాగించాలి. ఐక్య కార్యాచరణకు పూనుకోవాలి. ఉభయగోదావరులలోని రైతాంగం ఇందుకుపూనుకోవాలి అని, తూర్పుగోదావరిజిల్లా రైతుసంఘ ౫వ మహాసభ పిలుపు యిచ్చింది.

తూర్పుగోదావరిజిల్లా రైతు సంఘం ౫వ మహాసభ ఈనెల 17, 18 తేదీలలో సమ్మర్మిడివరంలో జరిగింది. ౪వ మహాసభ జరిగిన దాదాపు 20 సంవత్సరాల తర్వాత అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ఈ మహాసభ జరిగింది.

వివిధ ప్రాంతాల్లో విస్తృత ప్రచారం

కోనసీమలో వివిధ ప్రాంతాలలో మహాసభ నుద్దేశించి విస్తృత ప్రచారం జరిగింది. పలు ప్రాంతాలలో బ్యానర్లు కట్టబడినవి. మహాసభ జరిగిన మెమ్మిడివరం గ్రామంలో వీధులన్నీ తోరణాలతో రైతు పతాకాలతో అలంకరింప బడింది. రాజమండ్రి నుండి మహాసభ జరిగిన ప్రదేశంవరకు గల బాటలో అమరజీవులు కామ్రేడ్స్: పెన్మెత్స అనంతరాజు, పింగళి సత్యనారాయణదాసు, బాబాజోహాన్ సింగ్ భాక్నాల పేరులతో ద్వారాలు నిర్మింపబడ్డాయి. 'గోదావరిపై బ్యారేజీని వెంటనే నిర్మించాలి. ఏలేరు రిజర్వాయర్ నిర్మించాలి డ్రైనేజి సెస్సు రద్దుచెయ్యాలి అదికారులనుండి రిద్దు చెయ్యాలి, మున్నగు ముఖ్య వినాదాలతో బ్యానర్లు కట్టబడ్డాయి. ఇది అంతా స్థానికయువజనసంఘ వారి కృషితో జరిగింది. మహాసభకు ప్రతినిధులుగా 150 మంది హాజరయారు.

జిల్లా రైతుసంఘ స్థానములో ఒకరైన శ్రీ పిఠాపురం సీతారామరాజుచే 17 వ తేదీ సాయంత్రం జయజయధ్వానాల మధ్య రైతు పతాకావిష్కరణ జరగటంతో మహాసభ ప్రారంభమైంది. ప్రతినిధులుస్వాగతం పలికిన తర్వాత రైతు జెండా మన్ని క్షత్రవంగా వివరించారు.

మహాసభ నిర్వహణను శ్రీయుతులు కనుమూరి రంగరాజు, హనుమంతుసత్యనారాయణ, విన్నమని లక్ష్మీపతిలు అధ్యక్ష వర్గంగానూ, శ్రీయుతులు: రెడ్డికొండలరావు, వీరమంటి గంగాధరరావు, చిట్టాన చిన్న, అల్లూరి వెంకట్రామరాజు, పాలవర్ల వెంకటరామన్న సాధ్య సంఘంగానూ ఎన్నుకోబడ్డారు

శ్రీ వై. వి. కృష్ణారావు ప్రసంగం

ప్రదేశ్ రైతు సంఘాధ్యక్షులు శ్రీ వై. వి. కృష్ణారావు మహాసభను ప్రారంభిస్తూ రైతాంగానికి ఎదురైన ప్రధాన సమస్యలు వ్యవసాయంలో వస్తున్న మార్పులు మున్నగు విషయంపై చాలా విపులంగా ప్రసంగించారు. శాస్త్రీయ పద్ధతుల్లో వ్యవసాయాభివృద్ధిని పేర్కొని రైతులు ప్రధానమైన నష్టపాయాలను తగ్గించుకోవడం కొరకు శాస్త్రీయ పద్ధతులను అవలంబించవలసిందిగా ప్రయోజనముందన్నాడు.

సహకార పరపతి సంఘాలు రైతులకు పూర్తిగా సహకరించేలాగున నేడు లేవు. వాటికి అనేక ఆటంకాలున్నాయి రాష్ట్రంలోని 20 జిల్లాలను పరపతి సంఘాలవల్ల 25 కోట్లు మాత్రం సహాయం చేయబడుతున్నాయి. అధిక వడ్డీకు పరపతి తెచ్చిన రైతు పండించిన శ్రమకు ఫలితం అతనికి కానుండా పోతూంది. దేశంలోని షెడ్యూలు బ్యాంకులను 4,400 కోట్లు డిపాజిట్లున్నాయి. వాటిలో 1100 సెక్యూరిటీలుగాను, 300 కోట్లు నగదు పోతే మిగతా డబ్బంతా అప్పులుకింద వ్యాపారులకు పరిశ్రమాదిపతులకు పోతున్నాయి అని వివరించారు.

వ్యవసాయంలో యాంత్రీకరణం వచ్చింది. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం ప్రతిజిల్లాకు కేంద్రంలోను 'సర్వీస్ స్టేషన్'లు నెలకొల్పాలి. అద్దెకిచ్చే పద్ధతిపై యంత్రాలను రైతులకు సౌకర్యం కలిగించాలి. పంట లను శాస్త్రీయపద్ధతిలో నిల్వచేసే విధాన సౌకర్యాలు కలిగించాలి.

ప్రభుత్వ విధానాలు అస్పష్టంగా వున్నాయి. మితి మీరిన పన్నుల భారం. మితి మీరిన లోటుబడ్జెట్ విధానం. మితి మీరిన విదేశీ అప్పులు తప్పని మనం ఎప్పటి నుండో చెబుతున్నాం. మన హెచ్చరిక ఆచరణలో రుజువవుతుంది అన్నాడు.

రవళేశ్వరం ఆనకట్టు బీటలువారింది. బ్యారేజీ కట్టాలని మిత్రాకమిటీ సిఫార్సు చేసింది. బ్యారేజీ కట్టాలనే ప్రభుత్వ నిర్ణయం జరిగి సంవత్సరాలయింది. ప్రధాన మంత్రిచే 1960 నాటి శంఖుస్థాపన చేయిస్తామని మన మంత్రి ప్రకటించాడు. బ్యారేజీ నిర్మాణ సమయం ఇంకా ప్రాథమిక దశలోనే వుంది. ఆ పథకం ఇంకా ప్రణాళికా సంఘ ఆమోదం పొందలేదు. ఏ సమస్య దీని మన రాలనికి చేస్తూంటో తెలియదు. అప్పట్లో బ్యారేజీకి అంచనాచేసిన నిర్మాణ వ్యయం నేడు రెట్టింపు. బ్యారేజీ అభివృద్ధి పన్నుగా వసూలు చేశారు. అప్పటినుండీ వున్న ఆనకట్ట పడిపోయిన తర్వాత చేసేదేమిటి? తమ సందేశంలో యీవిధంగా పేర్కొన్నారు.

తూర్పుగోదావరిజిల్లా రైతుసంఘ ౫వ మహాసభకు సంధించి మీరు పంపించిన ఆహ్వానానికి కృతజ్ఞుడను. రైతులను అనేక సమస్యలు భాధించుచున్నప్పటికీ నేటికీ వాటిని నోరెత్తి చాటాలా బలమైన రైతు ఉద్యమం లేకపోవుట ఆశ్చర్యకరం. దరల ఒడి దుడుకులు, ఇన్పుట్ సబ్సిడీ, ముదురు సమస్యలు, పరపతి సౌకర్యాలు మొదలైన సమస్యలు పరిష్కారం చేస్తే గాని దేశంలో ఆహార కొరత తీరదు.

అంతేగాక, రైతులు తమ కోర్కెలకు బదులు చేకూరాలంటే వ్యవసాయ కార్మికులకు న్యాయమైన కూలి యివ్వటం వారి యితర సమస్యలు రైతాంగము బలపర్చవలసిన అని తమ సందేశంలో శ్రీ రాజేశ్వరరావు పేర్కొన్నారు.

౫ వేళ్ళకు తక్కువ కాకుండా వస్తు ప్రమాణంపై దరలుండాలనీ, కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలనీ, ఏలేరు ప్రాజెక్టు క్రింద పరో 20 వేల ఎకరాలుసాగయ్యేందుకు దోహదమిచ్చే ఏలేరు రిజర్వాయరు నిర్మాణం విషయమై రైతాంగం ఆందోళన చేసి రిజర్వాయరును సాధించుకోవాలని తెలంగాణా రక్షణలు అమలు జరపాలని తీర్మానాలు చేశారు.

ఏ జెన్సీ రైతాంగం దుస్థితిపై తీర్మానం

ఏజెన్సీ ప్రాంతం ప్రజల దుర్భర పరిస్థితులను వివరిస్తూ ఏజెన్సీ నాయకుడు శ్రీ హనుమంతు సత్యనారాయణ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఏజెన్సీ ప్రాంతంలో మంచినీటి కరువు. జీవనదులు ఇరిగేషన్ అవసరాలు భూములు ఆదరువు. సొసైటీలు పంచాయతీసమితులుగా విరాలలుగిరజన కార్పొరేషన్‌పై వత్తిడి. రోడ్లు కల్వర్టులు నిర్మించాలని తీర్మానించారు.

కమ్యూనిస్టు పార్టీకి పెండ్లికానుక

ప్రొద్దుటూరు, ఏప్రిల్ 27

ప్రొద్దుటూరు తాలూకా పలవోలు గ్రామ కమ్యూనిస్టు కార్యకర్త శ్రీ చెన్నబోయిన నారాయణ ఈ నెల 24వ తేదీన తన సహోదరుడు నారాయణ వివాహం సందర్భంగా తాలూకా కమ్యూనిస్టుపార్టీకు రు. 30 లు సమర్పించాడు. (వి. వి)

తంగెళ్ళ కమ్యూనిస్టు పార్టీ శాఖా సమావేశం

తంగెళ్ళ, ఏప్రిల్ 27

కందుకూరు తాలూకా తంగెళ్ళ కమ్యూనిస్టు పార్టీ శాఖ సభ్యుల సాధారణ సమావేశం ఈనెల 23వ తేదీన శ్రీ గొబ్బూరి వరదరాజు అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశానికి తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ దాసరి కోటయ్య హాజరై తెలంగాణా సమస్యను వివరించారు.

మే 1 న జరిగే మహాసభ జరపాలని తీర్మానించారు. బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం రాజీనామా చేయాలని ఈ సమావేశం డిమాండ్ చేసింది.

బాపట్ల నాటక కళా పరిషత్ జూన్ 5 నుండి 8 వరకు

బాపట్ల ఏప్రిల్ 27

ప్రియదర్శిని ప్రథమ నాటక కళాపరిషత్ బాపట్లలో జూన్ 5 నుండి 8 వరకు జరగుతుంది

ఈ పరిషత్ నిర్వహణకు గౌరవాధ్యక్షులుగా శ్రీ కోన ప్రభాకరరావు, గౌరవ ఉపాధ్యక్షులుగా శ్రీ మద్దుకూరి నారాయణ, శ్రీ ఎరవల్లి సూర్యనారాయణ, అధ్యక్షులుగా డా॥ ఎం. పాండురంగరాజు, ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు కొల్లిమర్ల సత్యనారాయణ, బూర్లె దేవప్రతిరావు, కుర్రా బలరామదాసు, కార్యదర్శిగా శ్రీ కోన గోవిందరావు, కోశాధికారిగా శ్రీ మల్లాది వెంకట రామమూర్తి, మరికొందరు పురప్రముఖులతో కార్యవర్గం ఏర్పడింది

పరిషత్‌లో ఉత్తమ ప్రదర్శనకు రు. 100, ద్వితీయ ఉత్తమ ప్రదర్శనకు రు. 500, ఉత్తమ రచనకు రు. 116 లు నగదు బహుమతు లుంటాయి.

ఉత్తమ నటులుగా ఎన్నికయిన వారికి 'యాక్టింగ్ అవార్డు' లిచ్చి గౌరవిస్తారు. పరిషత్‌కు పాల్గొనదలచినవారు శ్రీ కోన గోవిందరావు, కార్యదర్శి ప్రియదర్శిని నాటక కళాపరిషత్ బాపట్ల, గుంటూరుజిల్లాకు తగిన మే 10 లోగా దరఖాస్తులు పొందవచ్చును.

కొండపి పంచాయితీ సమితి సర్వసభ్య సమావేశం

కొండపి, ఏప్రిల్ 26

కొండపి పంచాయితీ సమితి సర్వసభ్య సమావేశం యీనెల 22 వ తేదీన జరిగింది. జిల్లా కలెక్టరు, ఇతర అధికారులు హాజరయినారు. ఇతర అధికారుల పాల్గొన్నారు.

ఈ సమితిలో నిర్వహించిన పనులు ముఖ్యంగా గ్రామీణ విద్యుద్దీకరణ, ప్రైమరీ యిరిగేషన్, కావూరు త్రివ్వకం గురించి చర్చించారు. సర్పంచుల సలహాలను స్వీకరిస్తూ ఇకోధికంగా అభివృద్ధి గావించుటకు సహకారాన్ని కోరారు.

శ్రీకాకుళం జిల్లా గ్రామంపై ఉగ్రవాదుల దాడి

హైదరాబాద్, ఏప్రిల్ 28

శ్రీకాకుళం జిల్లా పర్వతపురంలో నిన్న రాత్రి కొందరు గిరిజనులు ఒక ఇంటిపై దాడి చేసి, కొంత ఆస్తిని, నగలను దోచుకున్నారు. వీరంతా ఉగ్రవాదులని భావిస్తున్నారు.

ఆస్తినష్టం దాదాపు రు 3 వేలకు పైగా వుంటుందని పోలీసుల అంచనా.

యావదాంధ్ర ప్రజల పురోగతి

[4 వ పేజీ తరువాయి]

నమ్మి హక్కును నిషేధించాలని నిరాకరణ చేసింది.

కడుపుభత్యం మొదలైన కోర్కెలకై జరిగిన ఆందోళనను భగ్నం చేసేందుకు ఆంధ్ర తెలంగాణా ఉద్యోగుల మధ్య చీలిక గతంలో ఆంధ్ర ప్రభుత్వమే ప్రోత్సహించింది. ఈ నాడూ పెంచిపోషిస్తోంది.

ఆంధ్రప్రదేశ్ అవతరణ సమయంలో పెద్ద మనుషుల ఒప్పందం అమలు జరగక కాన్స్టిట్యూషనల్ అక్రమాలు తెలంగాణా ఉద్యోగులకు జరిగిన మాట వాస్తవం. అసలు విషయం మరిచి వీటినే పెద్దవి చేసి చెప్పినా సమంజసంగా వుంటుంది. అసలు కారకులను విడిచి ఏ పాపమూ ఎరగనివారిమీద ఉద్రేకం పడ్డా లాభంలేదు.

ఉద్యోగాల సమస్య

1800 మంది నర్సుల పోస్టుల్లో ముల్కీయేతరు లున్నారంటే అవాస్తవమైన ఆ ప్రాంతీయులు లేకనే, ఉపాధ్యాయులుగా తెలంగాణా ప్రాంతీయేతరులకు ఉద్యోగాలిచ్చింది. జిల్లా పరిషత్తులే, అప్పట్లో అన్ ట్రెయిన్డు టీచర్సును పోస్టు చేయ వద్దని ఉత్తరువు జారీచేసిన ప్రభుత్వంలో కాంగ్రెస్‌లోని అన్ని వర్గాల వారూవున్నారు. అవాడు అత్యంతరం ఎందుకని చెప్పలేదు?

ఆ నాడు ఉద్యోగాలిస్తామని కబురు పెడితే వచ్చి చేరిన తోటి సోదరుల తప్పుగా భావింపరాదు భావ్యంగాదు. ప్రాంతీయులకు అన్యాయంచేసి బయటివారికి ఉద్యోగాలిచ్చిన వారుగాని, దీనికి అనివార్యం చేసిన ఉత్తరువులు జారీ చేసిన మంత్రి మండలి, అందులోని సభ్యులను గాని నిగ్గదీసి అడగాలి

ఉద్యోగ నియామకాలు, ప్రమోషన్ల విషయంలో జరిగిన అన్యాయాలను సరిచేసేందుకు తెలంగాణా ఉద్యోగుల సంఘాలు కోరినట్లు తెలంగాణా ప్రాంతం నియమించటం సమంజసం.

దీనివల్లనే తెలంగాణా లోగాని, రాష్ట్రం మొత్తంగా గాని యువతరాన్నైదు కొంటున్న నిరుద్యోగ సమస్య పరిష్కారమవుతుందని భ్రమపడితే పొరపడినట్లే అవుతుంది.

ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి రిజిష్టరు చేయించుకుని ఉద్యోగాలు దొరకనివారు తెలంగాణా ప్రాంతీయులు 60 వేల మంది వున్నారు. మిగతా ప్రాంతంవారు 1 లక్ష 20 వేల మంది వున్నారు.

నిరుద్యోగులంటే వీరేననుకుంటే పొరపాటు పొట్టచట్టుకుని దుకిళ్ళకోసం ఇతర ప్రాంతాలకు వలస పోతున్నవారు. రిక్షాలాగేందుకు బస్తీలకు చేరుతున్నవారు, సీజనులో పనిపుండి మిగతారోజులు వస్తుండే గ్రామీణ పేదప్రజలు లక్షలాదివున్న విషయం మరిచి పోరాదు.

నాలుగువేల మంది తెలంగాణా ప్రాంతీయులకు ఉద్యోగ భిక్షటంద్వారా కాంగ్రెసు ప్రభుత్వం చేసిన ఒక అన్యాయాన్ని తొలగించ గలిగిన అంతకన్నా తీవ్రమైన సమస్య ఎదుర్కొనే వుంటుంది.

జరిగిన అన్యాయాలకు ఉద్రేకపడటం సహజం కాని వివేకమూ, విషయపరిజ్ఞానమూ వుంటేనే భవిష్యత్తుకు బాట సరిచేసుకోగలుగుతారు

రిటెంచిమెంటు కత్తి ఉద్యోగుల ఉసురు కోసరోతకు సిద్ధంగావుంది జోరెత్తితే పీకనొక్కటానికి పరిపాలనా సంస్కరణల కమిటీ సిఫారసులు కళ్ళముందు కనిపిస్తూనేవుంది. పైగా ప్రభుత్వ యంత్రాంగంలో ఉద్యోగ వసతులకు పరిమితిపుంది. సాంకేతిక అభివృద్ధిలో ఈఅవకాశాలు ముందుముందు తగ్గే నూతనలుగూడా వున్నాయి.

గ్రామీణ ప్రాంతాల్లో సమగ్ర భూసంస్కరణలుఅమలు జరపకుండా దేశంలో వేగంగా పారిశ్రామిక అభివృద్ధి జరపకుండా, అందుకు అనువుగా సాంకేతిక విద్యావ్యాప్తికి కృషి చేయకుండా ఇది అసాధ్యమనే విషయాన్ని విజ్ఞులెవరైనా అర్థం చేసుకుంటారు.

ఉదాహరణకు ఒక్క భారీ విద్యుత్కరికరాల పరిశ్రమవల్ల రామచంద్రపురం 10 వేల జనాభాకు ఉపాధి కల్పింతకలిగింది. ఇలాంటి పరిశ్రమలవల్ల, వాటి అనుబంధ పరిశ్రమల వల్ల, వీటి నిర్మాణ కార్యకలాపాల వల్ల హైదరాబాదు పరిసరాల్లోనూ, నగరంలోనూ కలిగిన ఉద్యోగ వసతులను పోల్చుకుంటే సమస్యార్థమవుతుంది. అంధ్రులసమైక్యకృషి వల్ల ఈ వసతులు ఇంకెంతగా నైనా పెంచవచ్చు.

తెలంగాణ ప్రాంతం మొత్తంలో ఇప్పుడున్న నాన్ ముల్కీల స్థానంలో ముల్కీలను ప్రవేశపెట్టగల్గింది 4 వేల మందిని మాత్రమే ఇంతకన్నా అధికులకు ఉపాధి కలిగించగలగుతుంది ఒక్క భారీ పరిశ్రమ

నిరుద్యోగ భూతం

కాంగ్రెసు పాలకులు తమ దివాళాకోరు విధానాలవల్ల దేశంలోనూ, రాష్ట్రంలోనూ నిరుద్యోగ సమస్యను తీవ్రతరంచేశారు. అభివృద్ధి కార్యక్రమాలకు అంతరాయం కలిగి వారు, ఈవిధానాలను యావద్భారత ప్రజలు, తెలుగు ప్రజలూ సమైక్యంగా ఎదిరించవలసివుంది. కొద్దిరోజుల్లో పార్లమెంటుకు దేశం నలుమూలలనుండి యువజన, విద్యార్థి ప్రతినిధుల యాత్రాదళాలు చేరి సత్యాగ్రహం చేయనున్నాయి. దీనికి అంతరాయం కలిగే ప్రాంతీయ విభేదాలు ఎంతో హానికలిగిస్తాయి

ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టబడుతూ యావదాంధ్రుల సమైక్యత ప్రాతిపదికగా మార్గమే ప్రాంతీయ అసమానతలను తొలగించేందుకు పోరాడటం, దేశంతోపాటు రాష్ట్రం, రాష్ట్రంలోని వెనకబడ్డ ప్రాంతాలు మొత్తంగా అభివృద్ధిని సాధించగలం.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు ఉద్యోగులు కలుపుకుండా వుండే పరిశ్రమల నిర్మాణానికి హైదరాబాదు అనువైన ప్రదేశంగా యావద్దాంధ్ర ఆమోదించినదల్చి అందోళన చేయగలదు. ప్రాంతీయ విభేదాలూ, ఉద్రిక్తతలు భయం కలగకపోతే పెట్టుబడులు నగరానికి ప్రవహిస్తాయి.

ప్రాంతీయ విద్వేషాల ప్రభావం ఎడిమాత్రం లేదనుకు ఏర్పడుతుంది.

ఇప్పటికే దీనివలితం హోటల్ పరిశ్రమ. గృహనిర్మాణ పరిశ్రమ తదితర పరిశ్రమల్లో మాంద్యం ఏర్పడి దాదాపు లక్ష ఆదాయవర్గాలను దెబ్బకొట్టింది వ్యాపారం, టాక్సీలు రిక్షాలు అదామిదనే కాక ఇంటి అద్దెలు, ఆస్తి విలువలపై వాలాతెల్పకొట్టిందనే విషయం నగరవాసులు అనుభవమే.

ఇకనీస్ దృష్టిలో పెంచుకున్న పులుఅందరి శ్రేయస్సు దృష్ట్యా దిగువ పరిష్కారమార్గమే సరైనదని కమ్యూనిస్టు పార్టీ భావిస్తోంది. కాంగ్రెసు ప్రభుత్వ హయాంలో లోగడ 12 సంవత్సరాలుగా జరిగిన అన్యాయం జరిగకుండా తెలంగాణా ప్రజలకు దక్కవలసిన హామీ వుండేలాగా చూడాలి ఈ రక్షణలు ప్రాంతీయ సంఘం కోరేవరకు వుండాలి.

ఇ రిజియనల్ కమిటీ గూడా ఎక్కువ అధికారాలు అవసరమైన వర్గాలు లోగడ చేసిన వారే కాబట్టి,

యువజనోత్సవాలు

కోవూరులో

కోవూరు, ఏప్రిల్ 27

నెల్లూరుజిల్లా, కోవూరులో జాతీయ స్థాయి నుండి జరిపిన భారత యువజనోత్సవాలు జరుగుతాయి.

ఈ సందర్భంగా కుస్తీ, చెడుగుడు, క్యారమ్స్, మొదలుకు అటంపోటీలు, నాటక, నాటక రచితర పైత్యాకిక పోటీలు నిర్వహించ బడతాయి.

ఈ ఉత్సవాలకు పాల్గొను వారికి ఉచిత లోజన వసతి సౌకర్యాలు కల్పించబడతాయి. విదేశాలకు బంగారు ఉంగరం, నగదు బహుమతులు, పశ్చిమ నెంబర్ షీల్డు, ప్రయాణ ఖర్చులు గెలుపొందిన తరగతులనుబట్టిబహూకరించబడతాయి.

పాల్గొన దలచినవారు పైత్యాకిక పోటీలకు మే 15 వ తేదీ లోగాను, ఆటల పోటీలకు మే 25 లోగాను దరఖాస్తులు పంపాలి.

పుగాకు రైతులకు గిట్టుబాటు ధర

ప్రభుత్వం నిర్ణయించాలని ఒంగోలుతాలూకా పుగాకు రైతు సదస్సు డిమాండ్

[విశాలాంధ్ర విలేకరి]

ఒంగోలు, ఏప్రిల్ 27

పొగాకు ఉత్పత్తి దారులకు గిట్టుబాటు ధరను ప్రభుత్వం నిర్ణయించాలని ఒంగోలు తాలూకా పుగాకు రైతు సదస్సు డిమాండ్ చేసింది.

ఒంగోలు తాలూకా పుగాకు రైతుల సదస్సు ఈనెల 22వ తేదీన ఒంగోలులో శ్రీ అయ్యన్న పెట్టి నక్షత్రంలో జరిగింది

తాలూకా నలుమూలలనుండి పుగాకు రైతులు ఎంతో ఉత్సాహంతో వచ్చారు. వేలాదిగా తరలివచ్చారు.

రాష్ట్ర రైతుసంఘ నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, గుంటూరుజిల్లా కమ్యూనిస్టు సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ మండపాటి నాగిరెడ్డి, జిల్లా మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ కొరటాల సత్యనారాయణ, జిల్లా రైతు సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ నాదాని వెంకటస్వామి ముగ్గురు నాయకులు ఉపన్యసించారు. ప్రకాశం జిల్లాలో ఉత్పత్తియ్యే పుగాకులో మూడో వంతు ఒంగోలు తాలూకాలోనే పండించబడుతోందని వివరించారు.

ఎకరానకు రు. 800 లదాకా వ్యవసాయ ఖర్చులకు కూలీరేట్ల పెరుగుదలకు అర్థవృద్ధి మన్నదని అంటూ పంటకు వస్తున్న మార్కెట్ సౌకర్యాలు, నిల్వచేయబడిపోయిన పుగాకు పెడిపోకుండా కాపాడుకొనుటకు ప్రభుత్వం కనీససౌకర్యాలుకూడా కల్పించ లేకపోయిందని తీవ్రంగా ఖండించారు.

అరుదయిన పుగాకు ఉత్పత్తి తీవ్రమైన ఖర్చుతో కూడుకొనివుంది. రైతాంగానికి కావలసిన రసాయనిక ఎరువులు గాని, పారిశ్రామిక వస్తువులకు ధరలు నివారణగా ప్రభుత్వం పెంచుతున్నది. తిరిగి పుగాకు మార్కెట్‌లోనికి వచ్చేసరికి ఎగుమతి అర్డరు ఏర్పాటుచేయకుండా రైతాంగాన్ని అనేక ఇబ్బందులు పాలు చేస్తున్నది తక్కువ ధరకు అమ్ముకొనలేక నిల్వ వుంచుకొని ఎక్సయిజ్ డిపార్టుమెంటువారితో బాధపడలేక సతమతమవుతున్నారు.

రైతులు ఆందోళన పల్లజరచుటకు మంత్రి మద్దతు పర్యటించుతామని కబుర్లు చెప్పారు. మార్కెట్లో పుగాకు ధర చాలా తక్కువగా ఉన్నది. ఈ విషయంపై పరిస్థితి నుండి పుగాకు రైతులను ఆదుకొనుటకు ప్రభుత్వం వెంటనే ఈ క్రింది చర్యలు తీసుకొనాలని ఈసదస్సు డిమాండ్ చేసింది.

పంట వచ్చేటప్పటికే ఏజేన్సీల్లో మార్కెటు ఒప్పందాలు చేసుకోవాలి.

రైతులు పుగాకు నిల్వ చేసుకొనుటకు తగినంత గిడ్డంగులు కట్టాలి.

వి. యస్. వి. పుగాకు కు ఎక్సయిజ్ లెక్కలు రైతులనుండి కోరరాదు. టి. డి. ఎ లు తీసివేయాలి.

పుగాకు పంటకు పెట్టవలసిన రసాయనిక ఎరువులకు ధరలు పెంచరాదు. తగ్గించాలి.

పుగాకు రైతుకు ప్రతి ఎకరానికు ఇన్పుట్ సబ్సిడీ రు 500 రూపాయలు అప్పుగా ఇవ్వాలి.

వివిధ గ్రేడుల పుగాకుకు ధరలు నిర్ణయించి మార్కెటులో మాంద్యం ఏర్పడిన సమయాల్లో స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వమే కొనాలి. ఉత్పత్తిదారుల వద్ద కనీసధర ఏర్పాటుచేయాలి.

అప్పరమైన పుగాకు వ్యాపారులు లోగ్రేడు పొగాకుపై ఎక్కువగా. ఎగుమతి సుంకాల్ని తగ్గించి లోగ్రేడు పొగాకుఎగుమతికి అవకాశం కల్పించాలి.

గుంటూరుజిల్లాలో ప్రభుత్వరంగంలో ఒక సిగరెట్ ఫ్యాక్టరీ నిర్మించాలి. రెడ్ సాయిల్ పథకం ఒంగోలు తాలూకా చీమకుర్తి ప్రాంతానికికూడా వర్తింపచేయాలి.

స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ముందుగా రైతువద్ద నిల్వవున్న పుగాకు కొనాలి. పుగాకు వ్యాపారంపై ఐ. యల్. టి. డి. లాంటిక్రమత్తసంబంధాలు కంట్రోలు తొలగించాలి.

ఉత్పత్తి దారులకు గిట్టుబాటయ్యే కనీస ధర నిర్ణయించాలి.

శ్రీకాకుళం జిల్లా గ్రామంలో ప్రేలుడు

ముగ్గురి మరణం

హైదరాబాద్, ఏప్రిల్27

శ్రీకాకుళంజిల్లా రాజులమర్రెడుపేటలో ప్రమాదవశాత్తు జరిగిన బహుయోధీలుకు, ఇద్దరు స్త్రీలు, ఒకపిల్లవాడు మృతి ఈప్రమాదం ఈ నెల 23 వ తేదీయాయిలో జరగలేదు.

జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్‌లో భారత ప్రభుత్వ వాణిజ్య కార్యాలయం

బెర్లిన్, ఏప్రిల్ 20

జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ ముఖ్య పట్టణమైన బెర్లిన్‌లో భారత ప్రభుత్వం శాశ్వత వాణిజ్య కార్యాలయాన్ని నెలకొల్పాలని చేసిన నిర్ణయం అన్నివర్గాలను సంతృప్తి పరిచింది. ఈ నిర్ణయం ఉభయ ప్రభుత్వాలవద్ద సాధారణ దౌత్యస్థాయి సంబంధాలేర్పడటానికి దారి తీస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

తూర్పుజర్మనీలో నివసిస్తూన్న భారతీయులు కూడా తమ బిడ్డలు లింగటితో మానివోతారేమో అని భయపడ్డారు. ఇప్పటివరకు వారు పాసిపోర్టులు విషయంలోనూ ఇతర విధాలుగా ఉండే ప్రతికూలతలూ సరిపెట్టు వాలంటే ప్రాగ్‌లోనున్న భారత దౌత్య కార్యాలయం ద్వారా గానీ లేక పశ్చిమ జర్మనీలోనున్న భారత కాన్సులేటు కార్యాలయం ద్వారా గాని వ్యవహరించవలసి వచ్చేది

తూర్పు జర్మనీ భారతీయ సౌహార్ద సంఘ కార్యదర్శి భారతదేశంలో నిరంతరం సాగిన ప్రజాందోళన అందులోనూ పార్లమెంటు సభ్యులు నిర్వహించిన ప్రముఖమైన పాత్ర కారణంగానే భారత ప్రభుత్వం యీ ముఖ్యమైన తర్జన తీసుకుంది. అని ఉద్ఘాటించాడు.

అయితే భారత ప్రభుత్వం తీసుకున్న యీ తర్జ కేవలం తూర్పు జర్మనీ దర్శకు అదులుకు అదులుగా మాత్రమే జరిగిందనాలి. ఎందు వల్లనంటే తూర్పు జర్మనీ ప్రభుత్వం ఇంకుకు చాలాకాలం క్రిందటే ఇండియాలో కౌన్సిలర్ అధికారాలు కలిగిన వాణిజ్య కార్యాలయాన్ని స్థాపించింది.

పశ్చిమజర్మనీ కోపం

కాని కన్సులేటు హోదా కూడా లేని వాణిజ్య ప్రతినిధి కార్యాలయం స్థాపించిన యీ మాత్రానికే పశ్చిమ జర్మనీ అధికార వర్గాలు కోపగించి కారాలు మిరియాలు నూరుతున్నవి. ఇండియాకు ఇచ్చిన ఆర్థిక చెయ్యాలని పశ్చిమ జర్మనీ వత్తిళ్ళు చెక్కిరికేకలు వేస్తున్నాయి అంతర్జాతీయ న్యాయ శాస్త్రం ప్రకారం జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్కును గుర్తించాలని గోలచేస్తూ నన్నవు జగత్తులో ప్రతుకుతూండే పశ్చిమ జర్మన్ రాజకీయ వర్గాల ఆందోళన విదేశాలలో తూర్పు జర్మనీ యెడల ఉదార వైఖరు లేర్పడటానికి అవకాశం కలిగించక ముందే అలాంటి ఆందోళనను మొగ్గలోనే తుంచి వేయడం మంచిని ప్రభుత్వాలు. జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్కును గుర్తించేందుకు దారితీసే పర్యవసాన ఖండిస్తూ ఆసుపిత్యమూ సహకారాదక లేకలూ, బ్యాంకులూ మొదలైన వాటిని కోకొల్లలుగా ప్రకటిస్తున్నాయి. ఇతర దేశాల్లోనే కాకుండా పశ్చిమజర్మనీ వర్గాల్లోనే తూర్పు జర్మనీని గుర్తించాలన్న ఆందోళన ఎక్కువైనకొద్దీ పశ్చిమజర్మనీ ప్రతి ఇల్లో వ్యతిరేక ప్రచారం కూడా పెరిగుతూంది.

సోవియట్ రెపూబ్లిక్ ఏర్పడిన సామాన్య సభ్యులు, కార్యకర్తలు, జనాభాలోని ఇతర వర్గాలూ ఉభయజర్మనీల మధ్య సంబంధాలుదల్లబడి సాధారణ దౌత్యస్థాయికి రూపొందాలని కోరుతున్నారు.

ఏడు సోషలిస్టు దేశాల ఇచ్చిన సలహా వేసం విజ్ఞప్తి చేసిన సరళిలో, యితర పు రాజ్యాల రక్షణకు సంబంధించి జరిగే సమావేశంలో పశ్చిమజర్మనీ పార్టీదౌత్యాధికారం గల రాజ్యంగా పాల్గొనగలుగుతుంది. మరొక జర్మనీ నార్వభౌమాధికారంతో అలాంటి సమావేశాల్లో పాల్గొనడం పశ్చిమజర్మనీ ప్రభుత్వ వర్గాలకు సహకంగానే గిట్టదు.

ఇలాంటి సమావేశం జరగడం పశ్చిమ జర్మనీ అధ్యక్షుడు కీసింగరుకు ఆర్థికమంత్రి స్ట్రాస్ కూ గిట్టకపోయినా పశ్చిమరాష్ట్రకూటం మాత్రం ఈ ప్రతిపాదనను మూడేళ్ళనాడు చావుచుట్టుగా తృణీకరించినట్లు యీ నాడు తృణీకరించలేదు. మరొక తల నొప్పి యేమంటే ఇప్పుడు ఇండియాయేకముక హార్ల్‌స్టన్ సిద్ధాంతాన్ని తోసిపుచ్చి మిగిలిన దేశాలుకూడా ఆ దారినే అనుసరించినే యేం చెయ్యాలి?

విశాలాంధ్ర

1969 ఏప్రిల్ 29 మంగళవారం

సమైక్య రాష్ట్రంలోనే యావదాంధ్ర ప్రజల పురోగతి

కీలక సమస్య

బ్యాంకుల జాతీయకరణ నేడు ఆర్థిక రంగంలో అతి కీలక సమస్య. కొద్దిమంది గుత్తపెట్టుబడిదారులు కేవలం 200 కోట్ల మూలధనంతో బ్యాంకులను స్థాపించి, వాటాదార్ల నిల్వలను ఆకర్షించి సుమారు 12 వేలకోట్ల పెట్టుబడిపై ఆధిపత్యం సంపాదించారు. ఆర్థిక వ్యవస్థనంతా తమ గుప్పెట్లో పెట్టుకున్నారు. ధరలను కృత్రిమంగా పెంచడానికి, వట్టా వ్యాపారం పోత్సహించడానికి ఉపయోగపడినంతగా బ్యాంకు రుణాలు నిజమైన ఉత్పత్తి కార్యక్రమాలకు పయోగ పడటంలేదు.

కనుక ఆర్థిక వ్యవస్థపై గుత్తవర్గాల పట్టు ఏమాత్రమైనా తగ్గాలంటే, ముప్పుందు బ్యాంకుల జాతీయకరణ, అవసరమని కాంగ్రెసేతర ప్రజాతంత్ర పార్టీలే గాక, కాంగ్రెసులోని ప్రజాతంత్రవాదులు సైతం పట్టుదల పడుతున్నారు.

ఫరీదాబాద్ కాంగ్రెసు సమావేశాలలో ఈ సమస్యపై తీవ్ర వాగ్వాదాలు జరుగుతున్నాయి.

పెద్దబ్యాంకుల జాతీయకరణ జరగాలని శ్రీ సుబ్రహ్మణ్యం తన నివేదికలో సూచించాడు. అది ఆయన వ్యక్తిగత అభిప్రాయమే తప్ప కమిటీ అభిప్రాయం కాదని కాంగ్రెసు అధ్యక్షుడు నిజలింగప్ప త్రోసివుచ్చాడు.

ఏదిఏమైనా బ్యాంకుల జాతీయకరణకు తాను అంగీకరించేది లేదని మురార్జీ దేశాయ్ పదేపదే ఉద్ఘాటిస్తున్నాడు. ఇక మురార్జీ విధానాలను తాము సహించేదిలేదని మోహన్ ధారియా లాంటి అతివాదులు తీవ్ర అభ్యంతరం చెబుతున్నారు.

తాను వ్యక్తిగతంగా బ్యాంకుల జాతీయకరణకు సుముఖమేనని, ఐతే, మురార్జీపై వ్యక్తిగత ఆలోచనలు చేయరాదని, ప్రభుత్వ విధానాలను అయన వివరిస్తున్నాడని ఇందిరాగాంధి సర్ది చెబుతున్నారు.

ప్రధాని అవలంబించే వైఖరి మధ్యే మార్గం కాదు. గుత్త వర్గాలకు, బిర్లాలకు లొంగుబాటు మాత్రమే. ఈ విధమైన అవకాశవాద ఊగిసలాటల ఫలితంగానే, కాంగ్రెసులో నానాటి పూర్తి అభివృద్ధి నిరోధకశక్తులు పైచేయి సంపాదిస్తున్నాయి.

ప్రతి సమస్యను, ముఖ్యతగాదాల ప్రాతిపదికపై ఆలోచించే దుస్థితికి కాంగ్రెసు నాయకత్వం నేడు చేరుకున్నది. అందునా ప్రజాతంత్ర భావాలుగల చంద్రశేఖర్ లాంటి వారిపై క్రమశిక్షణాస్త్రాన్ని ఝుళిపిస్తున్న వారే, కాంగ్రెసు ధానాలకు వ్యతిరేకంగా బాహాటంగా ప్రచారం చేస్తు పార్లమెంటుకు ఎన్నికైతే రాజభరణాలరద్దుకు గా పనిచేస్తానని శ్రీ ఎస్. కె పాటిల్ గుజరాత్‌లో కల ప్రచార సందర్భంలో బాహాటంగా చెబుతున్నారు. హారియా, చంద్రశేఖర్‌లను మందలిస్తున్న ప్రధాని గాంధికి పాటిల్ ప్రసంగాలు వినబడవు.

సమగ్ర దృష్టితో ప్రధాని వ్యవహరిస్తున్నారేగాని, సమస్య స్థానభేదము దృష్ట్యా మాత్రం కాదు. వ్యక్తిగతంగా తానుమాత్రం కు జాతీయకరణకు అనుకూలమని ప్రకటించి ప్రయోజన తన విధానాల కొరకు నిలబడలేని అందుకు పోరాడ వ్యక్తి ప్రధానిగా చేయగలిగిందేమిటి?

మధ్యే మార్గం పేరుతో, రాజీ పేరుతో, ఈ కీలక సమస్యపై ఎట్టి నిర్ణయం తీసుకోకుండానే ఫరీదాబాద్ సభలు ముగిసినట్లైతే, వెనుక జరిగిన అనేక మహాసభల వలెనే ఇది కూడా. మరొక నిరర్థక మహాసభగానే మిగిలి పోతుంది.

ఆర్థిక వనరులదృష్ట్యా, నైపర్థిక సంపద రీత్యా తెలుగుదేశం స్వాభావిక సమగ్రత గలిగివుంది. ఆహారమైన నదీ జలాలున్నాయి. ఇప్పటికే ఆహార స్వయం సమృద్ధి కలిగివుండటమేగాక, మిగులురాష్ట్రంగూడాను దీర్ఘమైన సముద్రతీరమూ, విశాలమైన నీటబుమి. పర్యాటకమైన వాతావరణం కలిగివుంది వ్యవసాయంలో అభివృద్ధిచెందిన ప్రాంతం వుంది గాబట్టి పెట్టుబడి సమీకరణ వనరులుగూడా కొంత మేరకు వున్నాయి. ఐతే సంపద విస్తారంగానేవుంది

ఈ సహజ వనరులు తెలుగుదేశం నలుమూలలా వ్యాపించి వున్నాయి. ఏ ఒక్కప్రాంతాన్ని విడదీసి ఈ సమగ్రత వుండదు.

సర్కారు జిల్లాలు ఆహారంలో మిగులు జిల్లాలు. నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణం జరిగినా కొంత కాలం వరకూ తరుగుజిల్లాలు తరుగుగానే వుంటాయి. అంతర్జాతీయ వాణిజ్యానికి, భారీ పరిశ్రమలకూ ఓడరేవులు అవసరం. తెలంగాణా ప్రాంతానికి ఈ సౌకర్యం లేదు. నిజాం కాలంలో కూడా ఓడరేవు కోసం ఎంతో ప్రాముఖ్యత వహించాయి. కలకత్తా ముద్రాసులు మూడూ అంతగా అభివృద్ధి చెందగలిగిన కారణం అదేగదా! పరిశ్రమల అభివృద్ధి సహజ వనరులు తెలంగాణా ప్రాంతంలో వున్నా, ఎగుమతి దిగుమతులకు రెండు మూడు రాష్ట్రాలమీద ఆధారపడవలసివుంటే పరిశ్రమల నిర్మాణానికి ప్రోత్సాహం వుండదు.

ఆంధ్రవడేళ్ళకు ఇలాంటి హంగు లెన్నో వున్నా ఇరవై యేళ్ళ పరిపాలనలో కాంగ్రెస్ దేశాన్ని ఏ దుస్థితికి తెచ్చిందో, మన రాష్ట్రాన్ని ఆలాంటి దుస్థితికి తెచ్చింది.

గత మూడు ప్రణాళికలలోనూ ప్రభుత్వ రంగంలో నెలకొల్పిన పరిశ్రమల్లో మన రాష్ట్రానికి న్యాయంగా రావలసిన వాటాను రాబట్టుకో లేని అసమర్థతను ఆంధ్ర ప్రభుత్వం రుజువు పరచుకుంది. నాగార్జున సాగర్ వంటి బృహత్ ప్రాజెక్టును కేంద్రం నిర్వహించాలనే వాదాన్ని చేయలేక పోయింది. మిగులు ధాన్యాన్ని కేంద్రానికి కిస్తున్న మనం ఈ కోర్కెను సాధించలేక పోయామంటే దీనికి ఇంతకాలమూ రాష్ట్రాన్ని పరిపాలించిన పెద్దలే బాధ్యత వహించవలసి వుంటుంది. ఈ తెల్లఏనుగును పోషించే బాధ్యత మేనుకున్నప్పుడు ప్రతిపక్షం సలహా గమనించైనా ఆంధ్ర ప్రాంతంలో మ్యూనిషేధ చట్టం రద్దు చేసివుంటే ప్రాజెక్టు నిర్మాణాని కవసరమైన ధనం సమకూడి వుండేది. పోచంపాడు, తుంగభద్ర ప్రాజెక్టులకు అవసరమైన డబ్బు కేటాయించక, నిర్లక్ష్యం చేసింది. 20 లక్షల ఎకరాలు సాగయ్యే కీలక నిర్మాణ కళా బండంగా ఉండవలసిన పోచంపాడు సమగ్ర పథకంలోయి 5½ లక్షల ఎకరాలు మాత్రమే సాగయ్యే అదిందకడిన పథకమే అనులు జరుపుతున్నారు.

పరిశ్రమలు

యావదాంధ్ర ప్రజల సమైక్య ఆందోళన ఫలితంగానే ఉన్నవరకైనా కేంద్రపరిశ్రమలను సాధించుకున్నాం. జెకోస్లావేకియా సహకారంతో రు. 34 కోట్ల వ్యయంతో నిర్మించబడ్డ భారీ విద్యుత్పరికరాల కర్మాగారంగాని, ఫ్రెంచ్ సహకారంతో 2 కోట్ల 66 లక్షల ఖర్చుతో స్పిన్నింగ్ యూనిట్‌గాని, 20 కోట్ల రూపాయలతో ఆయిల్ రిఫైనరీ యూనిట్‌గాని, ఇవి కాక ప్రెసిషన్ బేరింగ్స్ పరిశ్రమ, రెజిమెంటల్ రిసెర్చి లేబొరేటరీ, డిఫెన్సు మెటలర్జికల్ రిసెర్చి లేబొరేటరీ, డిఫెన్సు ఎలక్ట్రానిక్ రిసెర్చి లేబొరేటరీ మొదలైనవు తెలుగు ప్రజల సమైక్య ఆందోళన ఫలితాలనే విషయం మన మరచి పోరాదు. నిజానికి రాజధాని కేంద్రంగా సౌత్ సెంట్రల్ రైల్వే జోన్ సాధించుకున్నది మన ఐక్యబలమే. ఆంధ్రవడేళ్ళ రాజధాని నగరంగా హైదరాబాద్ అభివృద్ధి యావదాంధ్ర లక్ష్యం గనుక ఏ ప్రాంతీయ విభేదాలు అడ్డురాకుండా ఏక కంఠంతో పోరి రు. 70 కోట్లు విదుదలచేసే ఈ ప్రాజెక్టులు సాధించు కోవలిగాం. ప్రత్యేక తెలంగాణా వాదుల ఆందోళన. ప్రలోభాలను అనుగుణంగా చేసుకుని ఇతర ప్రాంతాలలో కొన్నివర్గాలు ఇప్పటికప్పుడే వీటివిషయంలోగూడా ప్రాంతీయాభిమానాన్ని రెచ్చగొట్టజూస్తున్నారు.

కృష్ణా, గోదావరి నదీజలాలపై ఇప్పటికీ మైనూరు మహారాష్ట్ర ప్రభుత్వాల మనకర పీడనవల్ల మన ప్రాజెక్టు నిర్మాణానికి జాప్యం జరగడమేగాక సమగ్ర పథకాలకు అన్యాయం జరిగింది. ఇకముందు తెలుగు సీమలోనే ఆంధ్రరాష్ట్ర నదులుగా ఇవి తయారైతే నదీజలాల వినియోగంలో ఇప్పటికీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జరిగిన జాప్యానికి తోడు మరింత అంతరాయం కలిగే ప్రమాదముంటుంది.

మద్యనిషేధ ప్రవాసనం

రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన వనరులు సేకరించుకోవటానికి అతిముఖ్యమైన మద్యనిషేధ చట్టం దద్దు విషయంలో కాంగ్రెసు ప్రభుత్వం రాష్ట్రానికి క్షమించరాని ద్రోహం చేసింది. 9 జిల్లాల్లో మద్య నిషేధంలేదు. 11 జిల్లాల్లో వుంది. జాతిపితా గాంధీజీ పవిత్ర ఆశయానికి పట్టుకుని ప్రేలాడామని చెప్పటం కన్నా మోసం మరొకటి వుండబోదు వనరులను సమీకరించుకునేందుకు పూనుకోక, తలబిడువైన ప్రభుత్వ యంత్రాంగాన్ని దుబారాలను పోషించేందుకు దబ్బుచాలక - తెలంగాణా మిగులు రుసుము దిగమింగి కూర్చున్నారు. ఇన్ని ఆర్థికచిక్కులున్నా కోట్ల రూపాయలు జమీందార్ల వసూలరాలేదు మానలేదు. కేంద్ర ప్రభుత్వం ఇలాంటి వెనకబడ్డ రాష్ట్రంలో మరింతవెనకబడ్డ తెలంగాణాకు ఈ అన్యాయం జరుగుతుంటే అడుకునేందుకు ముందుకురాలేదు గాని, ఆంధ్రవడేళ్ళ ఏర్పడ్డ ఈ వన్నెంచేండ్లలో 10 కోట్లకు మించి విశాలాంధ్ర నష్టాలకు రాజకరణం చెల్లించింది.

3 లక్షల ఎకరాలు ఆయకట్టు వున్న నిజాంసాగర్ అనకట్ట ఎగువ కట్టు మిట్టపైన నీరు సక్రమంగా సమకూరకపోయి ఆయకట్టుదార్లు నానా యాతనలు పడుతుంటే, మరమ్మతుకు అవసరమైన రు 3 కోట్ల ఖర్చుకానికి దబ్బులేరంటూ కొంగసాకులుచెబుతూ వచ్చారు.

అధికారంలో వున్న ముఖ్యమంత్రి వర్గానికి గాని, ప్రత్యేక తెలంగాణా వాదులైన మీరాజా ప్రజుద్దులకు గాని ఈ విషయాలెప్పుడూ పట్టలేదు. ఇకముందు పట్టజాలవు.

ఆంధ్రవడేళ్ళ పారిశ్రామికంగా అభివృద్ధి చెందితే నిరుద్యోగ సమస్య పరిష్కారానికి మార్గం దొరుకుతుంది. ఈ పనిచేయ సంకల్పించక విపరీతమైన కాంగ్రెసు ప్రభుత్వం కొత్త ఉద్యోగాలు కల్పించటం మాట అటుంచి వరుసగా ఉన్న ఉద్యోగాలు ఊడదీసటం మొదలు పెట్టింది, రిక్రూటుమెంటు ఆర్డర్లు రిటైర్‌మెంటు వయస్సు తగ్గించు, టీచర్ ఫ్యూచర్ సేవ్ త్రి ప్రొమోషన్ స్కీం, కాంట్రాక్టు పద్ధతి ఇవన్నీ ఉద్యోగార్థుల పాలిట శాపాలే అయినవి. ఇవన్నీ నిరుద్యోగ సమస్యను మరింత జటిలం చేసేవే. ఇవన్నీ ప్రజల ఆగ్రహానికి గురిఅయినవే.

ఇదంతా శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య కలిసి ఈ రాష్ట్రపర్యటనలో ప్రజలకు వివరించారు. ఆ పర్యటన ఫలితంగా ప్రజల్లో ఉత్సాహం పెరిగింది. ఈ పర్యటన ఫలితంగా ప్రజల్లో ఉత్సాహం పెరిగింది. ఈ పర్యటన ఫలితంగా ప్రజల్లో ఉత్సాహం పెరిగింది.

శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ

యాల వ్యయంతో సోవియట్ రష్యా సహకారంతో సింధరిలో మందుల ఫ్యాక్టరీగాని కోట్లు పెట్టి పనిచేసే హిందూస్థాన్ యంత్ర పరికరాల సరఫరా గాని. 5 కోట్లు పెట్టి పనిచేసే రివెట్ల్ పోర్జింగ్ పరిశ్రమ. రెజిమెంటల్ రిసెర్చి లేబొరేటరీ, డిఫెన్సు మెటలర్జికల్ రిసెర్చి లేబొరేటరీ డిఫెన్సు ఎలక్ట్రానిక్ రిసెర్చి లేబొరేటరీ మొదలైనవు తెలుగు ప్రజల సమైక్య ఆందోళన ఫలితాలనే విషయం మన మరచి పోరాదు. నిజానికి రాజధాని కేంద్రంగా సౌత్ సెంట్రల్ రైల్వే జోన్ సాధించుకున్నది మన ఐక్యబలమే. ఆంధ్రవడేళ్ళ రాజధాని నగరంగా హైదరాబాద్ అభివృద్ధి యావదాంధ్ర లక్ష్యం గనుక ఏ ప్రాంతీయ విభేదాలు అడ్డురాకుండా ఏక కంఠంతో పోరి రు. 70 కోట్లు విదుదలచేసే ఈ ప్రాజెక్టులు సాధించు కోవలిగాం. ప్రత్యేక తెలంగాణా వాదుల ఆందోళన. ప్రలోభాలను అనుగుణంగా చేసుకుని ఇతర ప్రాంతాలలో కొన్నివర్గాలు ఇప్పటికప్పుడే వీటివిషయంలోగూడా ప్రాంతీయాభిమానాన్ని రెచ్చగొట్టజూస్తున్నారు.

కృష్ణా, గోదావరి నదీజలాలపై ఇప్పటికీ మైసూరు మహారాష్ట్ర ప్రభుత్వాల మనకర పీడనవల్ల మన ప్రాజెక్టు నిర్మాణానికి జాప్యం జరగడమేగాక సమగ్ర పథకాలకు అన్యాయం జరిగింది. ఇకముందు తెలుగు సీమలోనే ఆంధ్రరాష్ట్ర నదులుగా ఇవి తయారైతే నదీజలాల వినియోగంలో ఇప్పటికీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జరిగిన జాప్యానికి తోడు మరింత అంతరాయం

కోరమండల్ ఫ్యాక్టరీపై పన్ను

రు 3 లక్షల 12 వేలు నిర్ణయిస్తూ విశాఖ మున్సిపల్ అధికారులకు ఆదేశం

(విశాలాంధ్ర విలేకరి)

విశాఖపట్నం, ఏప్రిల్ 27

కోరమండల్ ఫ్యాక్టరీపై విశాఖ మున్సిపాలిటీ విధించవలసిన పన్నుగురించి ఈ నెల 17 వ తేదీన మున్సిపల్ కౌన్సిల్ చర్చించి, ఇంజనీర్ అందజేసిన నివేదిక ఆధారంగా, పన్నును 3 లక్షల 12 వేల రూపాయలకు నిర్ణయించి, వసూలు చేయవలసిందిగా మున్సిపల్ అధికారులను ఆదేశించింది.

ప్రస్తుతం అమలులో వున్న చట్టం ప్రకారం పన్ను మదింపు నందున్నంగా యంత్రాల కిమ్మత్తు కూడా పరిగణన లోనికి తీసికొని, గతంలో మున్సిపల్ అధికారులు కోరమండల్ ఫ్యాక్టరీపై సుమారు 78 లక్షల రూపాయల పన్ను విధించారు.

సుప్రీంకోర్టు తీర్పు దృష్ట్యా, యంత్రాల కిమ్మత్తును పరిగణలోనికి తీసికోవలదని ఏలో ఒక విధంగా కోరమండల్ ఫ్యాక్టరీ యజమానులతో రాజీ పడవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం వత్తిడి తెచ్చింది. గత కౌన్సిల్ చైర్మన్ శ్రీ టి.ఎస్.ఎన్. రాజు కోరమండల్ ఫ్యాక్టరీ యజమానులతో మంతనాలు జరిపి, సంవత్సరానికి రు 2 లక్షల చొప్పున 10 సంవత్సరాలకు అగ్రిమెంటు చేసుకునేందుకు అంగీకరించి, అందుకు అనుగుణంగా కౌన్సిల్ తీర్మానాన్ని ప్రతిపాదించాలని కౌన్సిలర్ పాలక కౌన్సిల్. అత్యవసర కొత్త కౌన్సిల్ అంగీకరించక, ఈ వివాదంపై సమగ్రమైన నివేదికను తయారుచేయవలసిందిగా కార్యదర్శిని ఆదేశించింది.

ఆ ఆదేశాన్ని పురస్కరించుకొని ప్రస్తుత సెక్రటరీ, కోరమండల్ ఫ్యాక్టరీ మేనేజ్‌మెంటులో మంతనాలు జరిపి భవనాలపై మ్యూనిసిపల్ పన్ను విధించవలసి వుంటుందని. అలా విధిస్తే అది లెక్కప్రకారం సంవత్సరానికి లక్షన్నరలైనా ఒక్కవెయ్యికన్నా ఎక్కువ రావని కౌన్సిల్‌కు తెల్పాడు. ఇదే సమయంలో సెక్రటరీ కోర్కెను పురస్కరించుకొని, భవనాలపైనే మదింపు చేసిన ఇంజనీర్ కోరమండల్ మేనేజ్‌మెంటు సంవత్సరానికి 3 లక్షల 12 వేల చెల్లించవలసి వుంటుందని తెల్పాడు.

సెక్రటరీ తన నివేదికను సమర్పిస్తూ కోరమండల్ వారు న్యాయానికి సంవత్సరానికి లక్ష నలభై ఒక్కవెయ్యి చెల్లించవలసి వున్నప్పటికీ, తన నిష్పక్షపాతాన్ని పురస్కరించుకొని, సంవత్సరానికి రెండు లక్షల రూపాయలు చెల్లించేందుకు అంగీకరించారని. కనుక కోరమండల్ వారితో 'అగ్రిమెంటు' చేసుకోవటం సముచితమని కౌన్సిల్‌కు నివేదించేందుకు ప్రయత్నించారు.

కౌన్సిల్ సభ్యులు సెక్రటరీ వాదనలను తోసిపుచ్చి ఇంజనీర్ నివేదిక ఆధారంగా సంవత్సరానికి 3 లక్షల 12 వేల రూపాయలను వసూలు చేయటానికి నిర్ణయించుకుని ఏకగ్రీవంగా తీర్మానించింది.

ఈ సందర్భంగా జరిగిన చర్చలో సభ్యులు పాల్గొంటూ, కోరమండల్ యజమానులు చివరకు రాష్ట్ర ప్రభుత్వ నాయకులపైకూడా వత్తిడితెచ్చి, తమ ప్రయోజనాలకు అనుగుణంగా నిబంధనలను మార్చివేయగల్గుతున్నారని అన్నారు.

ప్రస్తుత మున్సిపల్ సెక్రటరీ, ఇంజనీర్ ఇద్దరూ, ఒకే ప్రాతిపదికపై పన్ను మదింపు జేశారు అని జూన్ మొదటి వారంలో తమ జరిపినప్పటికీ, సెక్రటరీ లెక్క ప్రకారం ఎక్కువ వార్షికోత్సవం జరుపుట కై తీర్మానించింది.

తదనంతరం గౌరవాధ్యక్షులుగా శ్రీ ఆర్. వి. ఎస్. శర్మ, అధ్యక్షులుగా శ్రీ నర్రా రామమూర్తి, కార్యదర్శిగా శ్రీ నల్లపనేని వెంకట్రావు సహాయ కార్యదర్శిగా శ్రీ నర్రా హనుమంతరావు, కోశాధికారిగా శ్రీ మల్లి వెంకట రెడ్డి, మరో 8 మంది సభ్యులను ఎన్నుకున్నారు (వి. వి.)

శ్రీ భద్రమూర్తిశర్మకు వీడ్కోలు

విశాఖపట్నం, ఏప్రిల్ 27

విశాఖ పోర్టు, ఆండ్ హార్బర్సు వర్కర్సు యూనియన్ ప్రధాన కార్యదర్శి, పోర్టుట్రస్టు సభ్యులు, ప్రముఖ కార్మిక నాయకులు శ్రీ భద్రమూర్తిశర్మ పోవలిస్టు దేశాల పర్యటనను పురస్కరించుకొని ఈ నెల 21వ తేదీన ఇక్కడ వీడ్కోలుసభ జరిగింది.

సభకు హార్బర్ మెయిన్ సభ్యులు, పోర్టు ఆండ్ హార్బర్ వర్కర్సు యూనియన్ అధ్యక్షులు శ్రీ భద్రం అధ్యక్షత వహించారు.

పట్టణంలోని వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పలువురు అధిక సంఖ్యలో హాజరయ్యారు

శ్రీ భద్రమూర్తి శర్మ, నిర్విరామంగా సాగిస్తున్న కార్మిక సేవలను ప్రస్తుతిస్తూ వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు ప్రసంగించారు.

శ్రీ శర్మ అఖిలభారత పోర్టు, డాక్ అండ్ వాటర్‌వే రంగం సెక్రటేరియట్ తరపున భారత ప్రతినిధిగా తూర్పు జర్మనీలో మే 13 నుండి 18 వరకు జరిగే అంతర్జాతీయ సదస్సు పాల్గొంటారు. శ్రీ శర్మకోసం కార్మిక నాయకులు శ్రీ గంగూలీ, శ్రీ దత్తకూడా ఈ సదస్సులో పాల్గొంటారు. సోవియట్ లో జరిగే మేడే శ్రీ శర్మ ప్రభృతులు హాజరౌతారు.

మేజర్ పోర్టు కమిటీ సభ్యునిగా శ్రీ భద్రం నియామకం

ప్లానింగ్ కమిషన్ వెంకట్రామన్ మేజర్ పోర్టు కార్మిక నాయకులు, పార్లమెంటు సభ్యుడు శ్రీ భద్రంను కార్మిక ప్రతినిధిగా కేంద్ర రవాణా మంత్రిత్వ శాఖ నియమించింది.

శ్రీ భద్రం అఖిల భారత పోర్టుడాక్, అండ్ వాటర్ వర్కర్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు.

గణపవరం స్కూలు పూర్వ విద్యార్థి సంఘ సమావేశం

సత్తెనపల్లి, ఏప్రిల్ 25

సత్తెనపల్లి తాలూకాగణపవరంగ్రామంలో ఎం. ఆర్.డి. జడ్. సి హెచ్. స్కూలు పూర్వ విద్యార్థి సంస్థలు ఈ నెల 13 వ తేదీన శ్రీ నర్రా రామమూర్తి అధ్యక్షతన సమావేశమై జూన్ మొదటి వారంలో తమ పాఠశాల వార్షికోత్సవం జరుపుట కై తీర్మానించింది.

తదనంతరం గౌరవాధ్యక్షులుగా శ్రీ ఆర్. వి. ఎస్. శర్మ, అధ్యక్షులుగా శ్రీ నర్రా రామమూర్తి, కార్యదర్శిగా శ్రీ నల్లపనేని వెంకట్రావు సహాయ కార్యదర్శిగా శ్రీ నర్రా హనుమంతరావు, కోశాధికారిగా శ్రీ మల్లి వెంకట రెడ్డి, మరో 8 మంది సభ్యులను ఎన్నుకున్నారు (వి. వి.)

మధురై మిల్లు కార్మికులకు బోనస్

మద్రాసు, ఏప్రిల్ 26

మేనేజ్‌మెంటుకు కార్మికులకు ఒప్పందం జరిగిన ఫలితంగా మధురై మిల్లు కార్మికులకు 68 రోజుల 25 లక్షలు బోనస్‌గా యిస్తారు.

ఈ అంగీకారం ఫలితంగా 20 వేలమంది కార్మికులకు బోనస్ సౌకర్యాలు కల్గించబడతాయని లేబర్ కమిషనర్ నోటా ఎత్తికా ప్రకటనలో తెలిపారు.

సభలు - సమావేశాలు

వరంగల్‌జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం మే 5 వ తేదీ ఆదివారం పడిగాలలోని పార్టీ కార్యాలయంలో ప్రారంభమౌతుంది.

వరంగల్‌జిల్లా, తాలూకా కార్యవర్గ సభ్యుల సమావేశం మే 6 వ తేదీ ఆదివారం పరకాలలో జరుగుతుంది. ఈ సమావేశాలకు శ్రీమతులు ఎన్ రాజేశ్వరి రెడ్డి, బాదినేనాయుడు రెడ్డి హాజరౌతారు.

నల్గొండ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం మే 2 వ తేదీ ఆదివారం మిర్యాలగూడెంలో జరుగుతుంది. ఈ సమావేశానికి శ్రీమతులు ఎన్ రాజేశ్వరి రెడ్డి, బాదినేనాయుడు రెడ్డి హాజరౌతారు.

నిర్మల్ పూడీలు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం మే 2 వ తేదీన జరుగుతుంది.

రాజమండ్రి టీచరు తిరపతిశర్మపై చర్యలు

పురపాలక సంఘం సమావేశంలో సభ్యులడిమాండ్

రాజమండ్రి, ఏప్రిల్ 18

రాజమండ్రి పురపాలక సంఘ సాధారణ సమావేశం చైర్మన్ శ్రీ పోతుల వీరభద్రరావు అధ్యక్షతను జరిగింది.

ఆధికార, ప్రతిపక్షాలకు చెందిన అనేక మంది కౌన్సిలర్లు ఇటీవల కొవ్వాడలో ముగిసిన పల్ ఎలిమెంటరీ స్కూలు టీచరు శ్రీ తిరుపతి శర్మ మీనాక్షి అనే 8 సంవత్సరాల బాలికను మానభంగం చేశారని ఆరోపిస్తూ తీవ్ర చర్య తీసుకోకపోతే పాఠశాలలకు వెళ్ళేబాలికలకు రక్షణలేదు వుండదని" వాదించారు.

శ్రీ యార్ల సూర్యారావు(క) ఈ విషయం చైర్మన్ దృష్టికి వచ్చింది కనక గట్టి చర్యకు పూనుకోవాలని అన్నారు.

చైర్మన్ ఆ ఉపాధ్యాయుడ్ని మారో పారకొండు బదిలీ చేసి విషయాన్ని ఎగ్జిక్యూటివ్ కమిటీకి వేశానన్నారు.

శ్రీ వాక తాతారావు (క) దీని పై ఎగ్జిక్యూటివ్ కమిటీకి ఏమీ సంబంధ మా ప్రశ్న నిలవదని, ఆ ఉపాధ్యాయుణ్ణి సస్పెండుచేసే అధికారం చైర్మన్‌కి వుంది కనుక వెంటనే అతన్ని సస్పెండు చేస్తే ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆమోదిస్తుందని తరువాత ఎంక్వయిరీచేసి చర్యతీసుకోవచ్చునని అన్నారు

శ్రీ ద్వారా వీరరాజు పిల్లి తండ్రి నుండి పిటిషన్ తీసుకుని దానిపై తగినచర్య తీసుకోవాలని అన్నారు.

శ్రీ వాక తాతారావు వెంటనే సస్పెండు చేసి. ఇటువంటి సంఘటనలు జరగకుండా కౌన్సిల్ గట్టిశ్రద్ధ తీసుకోవాలన్నారు.

నర్సాపురంలోని కోనేరు పునరుద్ధరణ

నర్సాపురం, ఏప్రిల్ 25

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం పట్టణంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో "కోనేరు" (చెరువు) ఇటీవల పునరుద్ధరణ చేసబడి నీటితో నిండివుంది.

శ్రీమతి పులి రెడ్డి రాజమ్మ, శ్రీ గోపాటి దాదారావుతో మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితి తెలిసి పట్టణంప్రత్యేక ప్రత్యేకించి ఈ "కోనేరు" ఇటీవల పునరుద్ధరణ చేయబడింది.

ఈ కోనేరులో నీరు పట్టు ఎత్తైన చోటు నుండి 10 వేల జనాభా త్రాగు నీటి సమస్య పరిష్కరించబడుతుంది.

అలాగే ఇంజనీర్లతో నీరు నింపుట వలన పట్టణ ప్రజలూ ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించబడుతుంది.

తెలంగాణా ఆందోళన సందర్భంగా ఆస్తి అయిన రాజకీయ జైళ్ళలోనుండి విడుదల జీవితాలు కార్యవర్గం డిమాండ్ చేసింది.

చౌకడిపోల ద్వారా నిత్య జీవితావసర వస్తువుల సప్లయి

చిన్నాయిగూడెం బహిరంగ సభలో తీర్మానం

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 26

చాలీచాలని కూలిడబ్బులతో జీవిస్తున్న వ్యవసాయ కార్మికులు, యితర పేద ప్రజానీకం యిటీవలి కాలంలో విపరీతంగా పెరిగిన ధరలకు నిత్య జీవితావసర వస్తువులు కొనే స్థితిలో లేనందున చౌక డిపోలు పెట్టి వాటిద్వారా నిత్యావసర వస్తువులను వెంటనే చౌకగా సప్లయి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేస్తూ తాడేపల్లిగూడెం తాలూకా చిన్నాయిగూడెం గ్రామ కమ్యూనిస్టుశాఖ మహాసభ సందర్భంగా జరిగిన బహిరంగసభ తీర్మానించింది

ఈ సందర్భంగా జరిగిన బహిరంగసభలో శ్రీ సుబ్బరాజు మాట్లాడుతూ, 22 సంవత్సరాల కాంగ్రెసు పాలనలో అహోరాత్రి, ప్రభుత్వఅన్యాయ, నిరుద్యోగం పెరగడం పరిశ్రమలఉత్పత్తి పూర్తిగా కొనసాగక పోవటం ఎలావున్నదో వివరించారు.

నేడు దేశంలోయున్న రాజకీయ ఆర్థిక పరిస్థితులనుగురించి సోదాహరణగా శ్రీ యం. వి. యస్. కమర్తీ వివరించారు. ప్రత్యేక తెలంగాణా వాదానికి కారణభూతమయిన కాంగ్రెసు ప్రభుత్వం గద్దె దిగాలని యావ్ ఆంధ్ర - తెలంగాణా సమస్యను గురించి సూటంకమంగా పరిస్థితిని వివరిస్తూ శ్రీ వంకా సత్యనారాయణ అన్నారు.

మెట్టప్రాంతంలో వ్యవసాయదారులకు ఉపయోగించు యింజన్లు తిరగడానికి ఉపయోగించే "కిరాయిల్" నీరా 85 రూపాయలు రేటు యుండేది. గత ఫిబ్రవరి నుండి క్రమముగా రేటు పెరిగి ఈ రోజున నీరా 165 రూపాయలు అమ్మబడున్నది. దాని అసలురేటు మ. 80-00 లకు దిగ్లు యిస్తున్నారు. ఆ రేటుకి కూడా అయిల్ దొరకక అనేక యింజన్లు ఆగిపోయిమూలుగు వ్యవసాయమే గాక, ఇదివైన పంట్లతోటలకు నీరు తడి పెట్టలేని స్థితి యేర్పడినది. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే కలుగచేసుకుని సరి అయిన దరకు అయిల్ సరఫరా చేయాలని ఆహార వస్తువులు, నిత్యావసర వస్తువులు చౌకడిపోల ద్వారా సప్లయిచేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది.

(మిగతా 3 వ పేజీలో)

శ్రీమంగన్న స్మారక సభ

దండగర గ్రామంలో

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 27

జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ అత్తులూరి సర్వేశ్వరరావు ప్రసంగంలో కమ్యూనిస్టు ఉద్యమంగురించి, అమరవీరుల ఆశయం ముందుకుతీసుకొని పోవడానికై ఏత్యాగం అయినా చేయడానికి సిద్ధం కావాలని యిందుకు ప్రతిజ్ఞ తీసుకోవాలని పిలుపునిచ్చారు.

శ్రీ ఇందుమూరి సుబ్బరాజు కాంగ్రెసు ప్రభుత్వ గుత్తాధిపత్యం ఎలా దెబ్బతిన్నదో వివరిస్తూ కాంగ్రెసు ప్రభుత్వాన్ని గద్దెదింపాలంటే దేశంలో కమ్యూనిస్టు ఉద్యమం ఐక్యత, అతివాద, ప్రజాస్వామిక శక్తుల ఐక్యత సాధించి బలమైన ప్రజా ఉద్యమం నిర్మించాలని స్పష్టపరిచారు.

తాడేపల్లిగూడెం తాలూకా దండగర గ్రామంలో అమరజీవి పొడుసు మంగన్న స్మారక సభ ఈ నెల 11 వ తేదీన జరిగింది.

ఇదయం శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య పతాకావిష్కరణ గావించి ఊరేగింపుతో సమాధి వద్దకు వెళ్ళడం జరిగినది. శ్రీ యిందుమూరి సుబ్బరాజుగారు జెండా ప్రతిష్ఠాపన చేశారు. రాత్రి 8 గంటలకు శ్రీ కాకర్ల సూర్యనారాయణరావు అధ్యక్షతను (తాలూకా కమ్యూనిస్టుసమితి కార

తెలంగాణా హామీలు త్వరితంగా అమలు

ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ్యుల ప్రతినిధి వర్గానికి ప్రధాని హామీ

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 27

తెలంగాణా ప్రజల కిచ్చిన హామీలను త్వరితంగానూ, పూర్తిగానూ అమలు జరపాలనే ఆతురతను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ వ్యక్తం చేశారు.

ఆమెను కలుసుకున్న ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుల ప్రతినిధివర్గంతో మాట్లాడుతూ పై విషయాన్ని వ్యక్తంచేశారు.

కాంగ్రెసు వాదులమధ్య ఐక్యత నెలకొనాలని, హింసాత్మక విధానానికి స్వస్తి చెప్పాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీబ్రహ్మానందరెడ్డి నాయకత్వాన ఈ ప్రతినిధివర్గం ప్రధానిని కలుసుకున్నది.

తెలంగాణా ప్రజలకిచ్చిన హామీలను తప్పకుండా అమలు జరపాలనే ఆతురత తమకు ఉన్నదని ఆమె ప్రతినిధి వర్గానికి తెలిసినట్లు తెలుస్తున్నది.

రాష్ట్రీకరణను, ఐక్యతను పరిశీలించాలని కాంగ్రెసు సమస్య నిర్ణయించిందని ప్రధానికి ప్రతినిధివర్గం వివరించింది.

ఈ ప్రతినిధివర్గంలో రెవెన్యూమంత్రి శ్రీ వి. వి. రావు, పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు, ఇరిగేషన్ మంత్రి శ్రీ సిద్దారెడ్డి, ప్రాంతీయ కమిటీ అధ్యక్షులు శ్రీ జె. కొక్కారావు ఉన్నారు.

తెలంగాణా వాదుల దహనకాండ

హైదరాబాద్, ఏప్రిల్ 27

బుట్టారెడ్డి గూడ బ్రాంచి పోస్టాఫీసులో విన్న ఒక మేనేజర్ సర్వేయర్‌కు చెందిన పెర్సనల్ పాస్‌బుక్‌లోని కొన్నిరికార్డులను ప్రత్యేక తెలంగాణా వాదులు తగలబెట్టినట్టు పోలీసు హెడ్‌క్వార్టర్స్‌కు నేడిక్కడ అందిన సమాచారం బట్టి తెలుస్తోంది.

హైదరాబాద్‌లో నేడు ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరిగినట్టు వార్త లందలేదు.

అరెస్టులు

మహబూబ్‌నగర్‌జిల్లా కొల్లాపూర్‌లో శ్రీ డి. సుబ్రహ్మణ్యం (ఎక్స్ ఎమ్. ఎల్. ఎ.) [illegible] ఆర్థిక కమిషన్, నివార్సులను నమర్పించిన అనంతరం, చతుర్థ ప్రణాళిక సాయంతో జాతీయ అభివృద్ధిమండలి తిరిగి ఒకసారి పరిశీలిస్తుంది. ఈ విషయాన్ని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ నేడు పత్రికావిలేకర్లకు వెల్లడించారు. ఈ సంపత్సరాంతానికి ప్రణాళికకు తుది రూపం యివ్వడం జరుగుతుందన్నారు.

రాష్ట్రాలకు కేంద్ర సహాయం మరింత పెంచాలని కోగడ జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశంలో శ్రీదాస్సి కోరడం జరిగిందన్నారు.

ప్రస్తుతం కేంద్రం రాష్ట్రాలకు టాయించిన రు. 3500 కోట్లకు అదనంగా మరో రు. 1200 కోట్లు పెంచవచ్చని శ్రీ వీరేంద్ర పాటిల్ ఆశాభావం వ్యక్తపర్చారు.

విజయవాడ జిల్లా కమారెడ్డి, యల్లారెడ్డి గ్రామాల మధ్య గురువారంనాడు జరిగిన లారీప్రమాదంలో 4 గురు మరణించారు.

మైసూరు విభజన రాష్ట్ర ప్రయోజనాలకు నష్టదాయకం

శ్రీ వీరేంద్రపాటిల్ హెచ్చరిక

బెంగుళూరు, ఏప్రిల్ 27

మైసూరు రాష్ట్రాన్ని రెండుగా విభజించవలసి ఆందోళన ప్రారంభించడంవల్ల రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతింటాయని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ నేడిక్కడ హెచ్చరించారు.

రాష్ట్రాన్ని విభజించాలంటూ పాత మైసూరు ప్రాంతానికి చెందిన శాసనసభ్యుల తరపు నుంచి అందిన టెలిగ్రాంపై వ్యాఖ్యానం చేయమని పత్రికా విలేకర్లు కోరగా కాంగ్రెసు మహాసభలో కొందరు సభ్యులు కమిటీ సభ్యులు తనకు ఆ టెలిగ్రాం చూపించారని, కాని దానిలో సంతకాలు చేసిన వారి పేర్లులేవని, అయినా ఎవరో ఒకరు ఆ టెలిగ్రాం పంపించి వుండవచ్చునని శ్రీ పాటిల్ పేర్కొన్నారు.

పాత మైసూర్ ప్రాంతం ప్రజలకు తన ప్రభుత్వం అన్యాయం చేసింది అన్న విషయాన్ని ముఖ్యమంత్రి ఖండించారు.

హరిద్వాదాద్‌నుంచి వచ్చిన అనంతరం ముఖ్యమంత్రి పత్రికావిలేకర్లతో మాట్లాడుతూ పై విధంగా పేర్కొన్నారు.

చతుర్థ ప్రణాళికా ముసాయిదా తిరిగి పరిశీలన

జాతీయ అభివృద్ధి మండలిచే

బెంగుళూరు ఏప్రిల్ 27

[illegible] అక్టోబరులోగాని పెట్టెందులో [illegible] ఆర్థిక కమిషన్, నివార్సులను సమర్పించిన అనంతరం, చతుర్థ ప్రణాళిక సాయంతో జాతీయ అభివృద్ధిమండలి తిరిగి ఒకసారి పరిశీలిస్తుంది. ఈ విషయాన్ని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ నేడు పత్రికావిలేకర్లకు వెల్లడించారు. ఈ సంవత్సరాంతానికి ప్రణాళికకు తుది రూపం యివ్వడం జరుగుతుందన్నారు.

రాష్ట్రాలకు కేంద్ర సహాయం మరింత పెంచాలని కోగడ జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశంలో శ్రీదాస్సి కోరడం జరిగిందన్నారు.

ప్రస్తుతం కేంద్రం రాష్ట్రాలకు టాయించిన రు. 3500 కోట్లకు అదనంగా మరో రు. 1200 కోట్లు పెంచవచ్చని శ్రీ వీరేంద్ర పాటిల్ ఆశాభావం వ్యక్తపర్చారు.

అయిదవ పథకం

అయిదవ చెంచు శ్రీ పోతిరెడ్డి

[illegible] తగులబెట్టిన సంఘ విద్రోహులను పోలీసులు కష్టపడి [illegible]

[illegible] సమితి అభివృద్ధి పథకం

1297 [illegible] రేపిల్లా ప్రజా [illegible]

[illegible] డిమాండ్

6,[illegible]

హైదరాబాదు, ఏప్రిల్ 27

[illegible] సభను రద్దుచేసి, ప్రత్యేక [illegible] డిమాండుపై ప్రజాభిప్రాయాన్ని [illegible] తిరిగి ఎన్నికలు జరపాలని ప్రకాశమతి నేడు డిమాండు [illegible]

తెలంగాణా ప్రాంతానికి చెందిన ప్రస్తుత [illegible] సభ్యులు ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యం వహించడంలేదని సమితి చైర్మన్ శ్రీ మదన్ మోహన్ పత్రికా విలేకర్లతో పేర్కొన్నారు. వారంతా రాజీనామాచేసి తిరిగి ఎన్నికలలో పోటీ చేయాలన్నారు.

ప్రత్యామ్నాయ మార్గంగా రాష్ట్రపతి శాసనసభను రద్దుచేసి తిరిగి ఎన్నికలు జరపాలని శ్రీ మదన్ మోహన్ డిమాండు చేశారు.

మధ్యంతర ఎన్నికల్లో జనసంఘం వైఫల్యాలు

పార్టీ మహాసభలో చర్చ

బొంబాయి, ఏప్రిల్ 27

మధ్యంతర ఎన్నికలలో పార్టీ వైఫల్యాలకు కారణాలను సమగ్రంగా పరిశీలించడానికి ఉన్నతాధికార కమిషన్‌ను నియమించాలని నేడిక్కడ 15 వ జనసంఘం మహాసభలో ప్రతినిధులు డిమాండ్ చేశారు.

శ్రీ కేశవచంద్రగోయల్ మాట్లాడుతూ హర్యానా మధ్యంతర ఎన్నికలతో పార్టీకి కేంద్రం నుంచిగాని, ఇతర శాఖల నుంచిగాని యే విధమైన సహకారం లభించలేదని అన్నారు.

స్థానిక సమస్యలపై కేంద్రీకరించి పని చేయాలని ప్రొఫెసర్ బలిరాజ్‌కుమార్‌సింగ్ కోరారు.

మధ్యంతరఎన్నికలలో పార్టీవైఫల్యాలకు కారణం వనరులకొరత, నిర్మాణలలోపాలత లని శ్రీమతి సరోజినీనాయుడు (డిప్యూటీ) తెలిపారు.

ఎన్నికలకు ముందు గా ఒక పథకాన్ని తయారుచేసుకొని ఎన్నికలనిధిని సమకూర్చుకోవాలని శ్రీ రాజేశ్వర్ ప్రసాద్ (ఉత్తర ప్రదేశ్) అన్నారు.

కమ్యూనిస్టుపార్టీ ప్రతిపాదన

కేరళ ముఖ్యమంత్రి తిరస్కృతి

తిరువనంతపురం, ఏప్రిల్ 27

శాసనసభలలోనూ, పార్లమెంటులోనూ కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టుపార్టీ ఐక్యంగా పనిచేయాలని కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి చేసిన సూచన అవాస్తవికమైనదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడు యు. ఎన్. ఐ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

విశాల ప్రజాతంత్ర సంఘటనను నిర్మించడానికి మాకు కమ్యూనిస్టుపార్టీ సహకారాన్ని మాత్రమే తీసుకుంటామని ఆయన చెప్పారు.

మంత్రివర్గంలో కొనసాగాలా? లేదా? అనేవిషయమై ఐక్యసంఘటనలోని ప్రతి ఒక్కపార్టీ స్వయం నిర్ణయం తీసుకోవచ్చునని ఆయన అన్నారు.

మంత్రులపై వచ్చిన అవినీతి ఆరోపణలను ప్రస్తావిస్తూ ఆ నేను ప్రాథమిక పాఠ్యపుస్తకాలను గురించిమొదటగా పరిశీలించి తరువాత తనచే నియమింపబడిన న్యాయమూర్తి దర్యాప్తు ప్రారంభిస్తారని శ్రీ నంబూద్రిపాద్ తెలిపారు.

కేరళ మార్క్సిస్టు మంత్రులపై ఆరోపణలు

ముందుగా పరిశీలించాలని

కె. ఎస్. ఎస్. పి. డిమాండ్

తిరువనంతపురం, ఏప్రిల్ 27

ఇతరపార్టీలకుచెందిన మంత్రులపైవచ్చిన ఆరోపణలను పరిశీలించే మంత్రిమార్క్సిస్టుపార్టీ మంత్రులపై వచ్చిన ఆరోపణలను పరిశీలించాలని కేరళ ఐక్యసంఘటనలో భాగస్వామి అయిన ఎస్. ఎస్. పి సంయుక్త కార్యదర్శి శ్రీ సి. టి. నాయర్ నేడు డిమాండు చేశారు.

ఇతర మంత్రులపై వచ్చిన ఆరోపణలు పరిశీలించడానికి ఉత్సాహం చూపే ముఖ్యమంత్రి ముందు తన పార్టీ మంత్రులపై ఆరోపణలను పరిశీలించాలన్నారు.

మార్క్సిస్టుపార్టీకి చెందిన రెవిన్యూ, రవాణా, అటవీశాఖ మంత్రుల కార్యకలాపాలపై విచారణ జరపాలని శ్రీ నాయర్ డిమాండు చేశారు.

సిక్కు రాష్ట్రం: అకాలీదళ్ వ్యతిరేకత

శ్రీ గుర్నాంసింగ్ ప్రకటన

జలంధర్, ఏప్రిల్ 27

కొన్ని వర్గాలలో లేవనెత్తబడిన "సిక్కు రాష్ట్రం" వినాదాన్ని పూర్తిగా ఉపక్ష పెట్టవలసిన సందర్భం ప్రస్తుతం లేదని ముఖ్యమంత్రి శ్రీ గుర్నాంసింగ్ నేడు రాష్ట్ర ప్రజలను కోరారు.

అటువంటి నినాదాన్ని లేవనెత్తే వారంతా విస్తృత జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని అన్నారు.

నంబాబ్ దినపత్రిక "అకాలీ పత్రిక" ప్రధాన సంపాదకులు శ్రీ గియాని షాదిసింగ్ గౌరవార్థం నేటిసాయంత్రం ఏర్పాటుచేసిన సన్మానసభలో ప్రసంగిస్తూముఖ్యమంత్రిఈసమస్యపైప్రభుత్వపైన జరిపిమిటో వివరించవలసిందిగా ప్రభుత్వంపై పదేపదే వత్తిడి వచ్చిందని చెప్పారు.

"సిక్కు రాష్ట్రం" దాని నిర్వచనా లేమైనప్పటికీ అకాలీపార్టీ మొత్తంగా దానిని వ్యతిరేకిస్తుందన్నారు.

శ్రీ చంద్రశేఖర్‌కు కాంగ్రెస్ సభ్యుని క్షమాపణ

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 27

యంగ్‌బర్గ్ నాయకులు శ్రీ చంద్రశేఖర్‌కు పెట్టుబడిదారులతో సంబంధాలున్నాయని ఆరోపించిన గుజరాత్ కు చెందిన సభ్యుడు శ్రీ రామ్‌సింగ్ దామిన్ నేను క్షమాపణ పత్రాన్ని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్పకు అందజేశారు.

క్రమశిక్షణా రాహిత్యానికి సంబంధించిన అనేక విషయాలు తన దృష్టికి వచ్చాయని, వాటిని పరిశీలిస్తున్నానని శ్రీ నిజలింగప్ప నేడు కాంగ్రెసు మహాసభల సమక్ష నిర్ణయక సభలో తెలిపారు.

శ్రీ చంద్రశేఖర్‌కు సంబంధించిన సమాచారాన్ని రాతపూర్వకంగా తనకు అందిచేస్తే ఆ ఆరోపణలపై తాను దర్యాప్తు చేస్తానని శ్రీ రామ్‌సింగ్‌కు శ్రీ నిజలింగప్ప తెలియజేశారు.

వంటగదిలో గందరగోళం

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 27

ఎ. ఐ. సి. సి. సభ్యులు లోపలనుంచేసే వంటగదిలో నేడుగందరగోళంవ్యాపించింది.

అనేకమంది సభ్యులు వంతులవారీగా భోజనంకోసం కూర్చున్నారు. కాని ప్రాయుజ్యత అంతా ముందు ఆగ్రనాయకులకు ఇవ్వబడింది. అనేకమందిలోపలనంతోషంచేసిపారినుగెత్తి, నిరాశతో వంటగదినుంచి వెళ్ళిపోయారు.

భోజనం కోసం అనేకమంది, దయుల మండుటెండలో పెద్ద పెద్ద హాళ్లలో నిలబడివున్నారు. ఒకక్కళోకళ్ళు తోసుకోవడంలో పోలీసులు, వలంటీర్లు బాళ్ళని అదుపులో పెట్టవలసివచ్చింది. ఒకక్కళ నొకళ్ళు తిట్టుకోవడం, తోసుకోవడం వరుసగా వచ్చింది పరిస్థితి.

అఖిల భారతీయ హిందూ మహాసభ ప్రారంభం

నాగపూర్‌లో

నాగపూర్, ఏప్రిల్ 27

52 వ అఖిల భారతీయ హిందూమహాసభ నేడిక్కడ ప్రారంభమైంది. మహాసభ అధ్యక్షులు శ్రీ నిత్యనారాయణబెనర్జి పార్టీ పతకాన్ని ఆవిష్కరించారు.

శ్రీ బ్రిజ్‌నారాయణ్ నూతన అధ్యక్షులుగా ఎన్నికయినారు.

ముసాయిదా రిజ్యూలేషన్లు తుదిరూపం ఇచ్చే నిమిత్తం పార్టీ కేంద్ర కార్యవర్గం నేడు సమావేశమైంది.

సోమశిల ప్రాజెక్టును చతుర్థ ప్రణాళికలో చేర్చేందుకు అభ్యర్థన

శ్రీ దశరథరామిరెడ్డిచే

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 27

ఆంధ్రప్రదేశ్‌లోని సోమశిల ప్రాజెక్టును చతుర్థ ప్రణాళికలో జేర్చాలని ప్రధాన మంత్రి శ్రీ ఆర్. దశరథరామిరెడ్డి, ఎ. ఐ. సి. సి. ఆర్గనైజింగు కార్యదర్శి శ్రీ జి. వి కొండయ్య నేడిక్కడ కేంద్ర ఇరిగేషన్ మంత్రి డా॥ కె. యల్. రావు తదితరులను కలుసుకొని కోరారు.

నిరంతరం వర్షాభావానికి గురవుతున్న ప్రాంతానికి ఈ ప్రాజెక్టు వరంలాంటిదని వారు తెలిపారు.

లిన్ పియావో యుద్ధోన్మాదం

హాంగాంగ్, ఏప్రిల్ 27

అణుయుద్ధంలో అమెరికా, రష్యాలను త్రిప్పి కొట్టేందుకు చైనా సన్నద్ధంగా వున్నదని చైనా రక్షణ మంత్రి లిన్ పియావో అన్నాడు.

అణుయుద్ధ ప్రమాదం వున్నదని చైనా కమ్యూనిస్టు పార్టీ 9 వ మహాసభలో రాజకీయ నివేదికను యిస్తూ లిన్ పియావో హెచ్చరించినట్లు పెకింగ్ రేడియో యీరోజు రాత్రి ప్రసారంలో తెలియజేశారు.

నవీకృతుకు సంబంధించి పార్టీ రాజకీయ కార్యక్రమాన్ని ఏప్రిల్ 1 వ తేదీన ప్రారంభమైన చైనా పార్టీ మహాసభలో లిన్ పియావో ప్రవేశపెట్టారు.

అమెరికా సామ్రాజ్యవాదం, సోవియట్ సంఘవిరోధుల యుద్ధ ప్రమాదాన్ని మనం నిర్లక్ష్యం చేయరాదని లిన్ పియావో పేర్కొన్నారు. మనం పూర్తి సన్నాహాలను చేసుకోవాలి. వారితో యుద్ధానికి తయారుగా వుండాలి. వారితో దీర్ఘకాల యుద్ధానికి, అణుయుద్ధానికి సన్నద్ధంగా వుండాలని లిన్ పియావో అన్నారు.

మొత్తంమీద మనం సన్నద్ధంగానేవున్నాం అని ఒకసారి మార్షల్‌గా పనిచేసిన లిన్ పియావో అన్నారు.

చైనా మొదటి శత్రువు అమెరికా, రష్యా, అమెరికా తరువాత చైనా శత్రువు అని లిన్ పియావో పేర్కొన్నారు. సోవియట్ చైనా సరిహద్దుప్రాంతాల కాలువలు సందర్శనగా సోవియట్ ప్రధాని కోసగిన్ పెకింగ్‌లో సంభాషణలు జరిపేందుకు చేసిన ప్రయత్నాలను చైనా నాయకులు త్రిప్పికొట్టారని పియావో అన్నారు.

చైనా యుద్ధాన్ని రెచ్చగొట్టదు. అయితే యుద్ధాన్ని రెచ్చగొడితే చైనా సంసిద్ధంగా వుంటుందని మావోసేతుంగ్ చెప్పిన విషయాన్ని లిన్ పియావో తిరిగి చెప్పారు. వారు ఎద్దాన్ని కోరితే, చైనా చివరవరకు పోరాడుతుందని పియావో అన్నారు.

తైవాన్‌ను విముక్తిచేయడం అవసరమని పియావో కోరాడు.

పార్టీ విధానాలకు విరుద్ధమైన శ్రీ నిజలింగప్ప ప్రసంగం

శ్రీ యుతులు చంద్రశేఖర్, చంద్రజిత్ యాదవ్‌ల విమర్శ

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 27

ఢిల్లీ, అవడి, భువనేశ్వర్‌లలో పార్టీ నిర్ణయించిన లక్ష్యాలకు, విధానాలకు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప ప్రసంగం విరుద్ధంగా ఉన్నదని పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు చంద్రశేఖర్, చంద్రజిత్ యాదవ్‌లు నేడు విమర్శించారు.

72 వ కాంగ్రెసు మహాసభలో కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప చేసిన ప్రసంగంలో వారు పూర్తిగా విభేదిస్తూ పత్రికల వారితో మాట్లాడుతూ పైవిధంగా అన్నారు.

అధ్యక్షుని ప్రసంగం పూర్తయిన మరుక్షణమే ప్రసంగాన్ని పార్టీ సభ్యులు విమర్శించడం కాంగ్రెసు చరిత్రలో యిది ప్రథమం

శ్రీ నిజలింగప్ప ప్రసంగంపై కొందరు కేంద్ర మంత్రులు కూడా ఆందోళన వెలిబుచ్చుతూ వ్యాఖ్యలు చేస్తున్నారు. తమ అసమ్మతి తెలియజేయడానికి కొన్ని చర్యలు తీసుకునే విషయమై మరో ఆలోచిస్తున్నారు.

ప్రభుత్వరంగాన్ని పాతాళానికి తొక్కి గుత్త పెట్టుబడిదారులకు మంచి కిటికీలు యిచ్చేదిగా అధ్యక్షుని ప్రసంగం ఉన్నది.

ఈ రకమైన విధానంతో దేశంలో ఆర్థికాధికార కేంద్రీకరణను అణచడం అసాధ్యమని శ్రీయుతులు చంద్రశేఖర్, యాదవ్‌లు తెలిపారు.

రాజ్యాంగంలోని 311 నిబంధనను సవరించాలని కాంగ్రెసు అధ్యక్షులు చేసిన సూచనలను ప్రస్తావిస్తూ ప్రభుత్వ ఉద్యోగులకు యిచ్చిన హక్కులను నిరాకరించడమేనని. దానివలన శ్రీవాస్తవ నిజాయితీ వస్తాయనివారు చెప్పారు.

ప్రణాళికాబద్ధ ఆర్థిక విధానంలో కొంత మేరకు కంట్రోళ్ళు అంశాలు అవసరమేనాని అయితే ప్రాథమిక విధానాలను అని ప్రతిపాదన కారాదని వారు తెలియజేశారు.

శ్రీ మాలవీయ అభ్యంతరం

ప్రత్యేకించి పార్టీ ఆర్థిక విధానాలకు సంబంధించి కాంగ్రెసు అధ్యక్షులు చేసిన వ్యాఖ్యలకు శ్రీ కె. డి మాలవీయ తీవ్ర అభ్యంతరాన్ని తెలిపారు.

అంగీకృత విధానాలనుంచి మొత్తంగా వేరుపడుతున్న పైవిధిలో శ్రీ నిజలింగప్ప ప్రసంగం ఉన్నదని ఆయన అన్నారు.

కాంగ్రెస్ ఏమార్గాన్ని అనుసరించాలి

ప్రధాని ప్రసంగం

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 28

ప్రజలనుండి వేరుపడే మార్గాన్ని అనుసరించాలని ఎంచుకుంటే కాంగ్రెసుకు భవిష్యత్తు లేదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఇక్కడ చెప్పారు.

కాంగ్రెస్ స్థానిక సమావేశంలో ప్రసంగిస్తూ, పార్టీ నేతలు క్లిష్ట పరిస్థితులో వున్నదని, ప్రజలతో వెళ్ళడమా లేక ప్రజలకు దూరమయ్యే పంథాలో వెళ్ళడమా అనే రెండు ప్రత్యామ్నాయ మార్గాలు పార్టీ ఎదుట వున్నాయని ఆమె చెప్పారు.

ఏ ప్రత్యామ్నాయాన్ని ఎన్నుకోవాలన్న దానిపై పార్టీ తనిఖీచేసుకో వలసి వున్నదన్నారు.

పార్టీ ప్రజల నుండి వేరుపడుతున్నదా అన్న విషయాన్ని, పార్టీని పునర్నిర్మించి ప్రజలతోగల సంబంధాలను పునరుద్ధరించడానికి ఏమి చేయాలన్న విషయాన్ని పరిశీలించ వలసిన సమయ మాసన్నమైందా అని ఆమె అన్నారు.

తమ నెదుర్కొంటున్న అత్యంతక్లిష్ట పరిస్థితిలో కాంగ్రెసు అంగీకృత విధానాలలో విశ్వాసాన్ని పునరుద్ఘాటించడానికి జనం ఇక్కడ చేరామన్నారు. కాంగ్రెసు సక్రమమైన పంథాలో పయనిస్తున్నదా లేక మార్పులేమైనా అవసరమా అన్న విషయాన్ని కాంగ్రెసువాదులు పరిశీలించుకున్నారు.

పార్టీలోకి యువకులను ఆకర్షించాలని చెప్పారు.

యూరప్ భద్రతా మహాసభ

స్వీడన్, యుగోస్లావియాలతో చర్చలు

బెర్లిన్, ఏప్రిల్ 28

అఖిల యూరోప్ శాంతి భద్రతల మహాసభ జరపాలని వాల్సాసంధి రాజ్యాలయిన స్వీడన్ ప్రధాని మంత్రి, యుగోస్లావియా విదేశాంగ మంత్రి బలపరిచారు.

జనవరిలో గతవారం జరిగిన నాట్యో అన్నివీ కౌన్సిల్ డెమోక్రటిక్ పార్టీ ప్రత్యేక మహాసభకు హాజరైన పండర్వంలో స్వీడన్ విదేశాంగమంత్రి టాగేఎర్లాండర్ యీ ప్రతిపాదనను బలపరిచారు.

ఈ వేదిక చివరకు అణ్వాయుధ్యాన్ని నిరోధక ఒప్పందంపై సంతకం చేయగలదని ఆయన ప్రకటించారు.

రెక్‌గ్రేడ్‌లో యుగోస్లావ్ జాతీయ విదేశాంగ వ్యవహారాల కమిటీలో మాట్లాడుతూ, యుద్ధాన్ని నివారించేందుకు ఉన్న ఏకైక మార్గం ప్రాయుధీకరణ అన్నారు.

మితవాద పార్టీలతో జనసంఘ చర్చ

జనసంఘం అభిప్రాయం

బొంబాయి, ఏప్రిల్ 28

జనసంఘం, స్వతంత్రపార్టీ, భారతీయ క్రాంతికారీ పార్టీలతో అభిప్రాయ యిచ్చిన ప్రయత్నం ఈ సంవత్సరాంతంలోగా ఏర్పడవచ్చునని జనసంఘం వర్గాల ద్వారా నిన్న తెలియ వచ్చింది.

కాంగ్రెసుపార్టీ ఐదు సీట్లిస్తున్న వ్యక్తిగా ప్రయత్నం ఏర్పాటు అవసరాన్ని గురించి పైమూడు పార్టీల అగ్రనాయకులు అంచనా చేస్తున్నట్లు తెలుస్తుంది. 1972 ఎన్నికల తరువాత కేంద్రలో కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని స్థాపించే అవకాశాలు లేవని తెలుస్తుంది.

నిరుద్యోగ పరిష్కారానికి జనసంఘం చిట్కాలు

దీనదయాళ్ నగర్, ఏప్రిల్ 27

విద్యావంతులైన యువకులకు నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు తమ పార్టీ కార్యకర్తలు నిర్మాణాత్మక పర్యటనలు తీసుకోవాలని జనసంఘ్ అధ్యక్షులు శ్రీ ఏ. బి. వాజ్‌పాయ్ నేడు కోరారు.

యీ సమస్యపై బొంబాయి పార్టీశాఖ పనులతో తాను మాట్లాడానని వారు తమ సానుభూతిని ప్రకటించారని ఆయన చెప్పారు.

నిరుద్యోగులయిన యువకులలో పర్చలు జరిపి వారి సమస్యల పరిష్కారానికి పార్టీ కార్యకర్తలు శ్రద్ధ తీసుకోవాలని ఆయన కోరారు.

పార్టీ కార్యకర్త నిర్ణయాలపై కేంద్రీకరించి ఎనిచేసిన దేశంలోని మూలమూలలకు ప్రచారం చేసి యీ కార్యక్రమాన్ని అమలు జరిపేలాగు చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

"సంఘర్ష సమితి" నిర్మాణం

ముస్లింజిల్లా నిర్మాణానికి వ్యతిరేకంగా

బొంబాయి ఏప్రిల్ 27

ముస్లింజిల్లా ఏర్పాటుచేసే కేరళ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని ప్రారంభించడానికి సంతుష్టసమితి నేర్పాటు చేసినట్లు భారతీయ జనసంఘ అధ్యక్షులు శ్రీ ఏ. బి. వాజ్‌పాయ్ నేడు ప్రకటించారు.

ఈ జిల్లా నిర్మాణానికి వ్యతిరేకంగా దేశవ్యాపిత ఉద్యమాన్ని నిర్వహించడానికి జనసంఘం నిర్ణయించింది. దేశంలోని అన్ని ప్రాంతాలనుండి జనసంఘ్ కార్యకర్తలు కేరళ వెళ్ళి ప్రదర్శనలు జరిపి అరెస్టు అవ్వాలని ఆయన చెప్పారు.

మల్లాపురం జిల్లా నిర్మాణాన్ని వ్యతిరేకించే వారంతా మతతత్వానుయాయులని ఆ సమస్యను సృష్టించేవారే మతాన్ని ప్రోత్సహిస్తున్నారని ఆయన అన్నారు.

ఈసంఘర్ష సమితికి ప్రొ॥ రామగోపాల్ శ్రీ జగన్నాథ్‌రావు జోషి యితరులున్నారు.

రాజనరేష్ చంద్ర భార్యకు కాంగ్రెస్ టికెట్

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 28

మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ నియోజక వర్గం నుండి నిర్మల పోటీచేయడానికి శ్రీదాదాసాహెబ్ తంగ్రకు కాంగ్రెసు టిక్కెట్టు యివ్వాలని ప్రతిపాదనపై కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డులో తీవ్రమైన అభిప్రాయ భేదాలు తలెత్తినట్లు తెలుస్తుంది.

మాజీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ఈ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించినట్లు తెలుస్తుంది.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ కాంగ్రెసుఅధ్యక్షులు శ్రీ నిజలింగప్ప ఈ ప్రతిపాదనను సానుభూతితో పరిశీలించాలని కోరినట్లుతెలుస్తుంది.

చివరకు శ్రీ రాజనరేష్‌చంద్ర భార్య శ్రీమతి లలితాదేవిని పార్లమెంటరీబోర్డు ఎన్నికచేసింది.

ప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘకార్యవర్గ సమావేశం

హైదరాబాద్, ఏప్రిల్ 28

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ గుర్రం యెల్లమందా రెడ్డి యీ క్రింది విధంగా ప్రకటిస్తున్నారు.

ప్రదేశ్ కార్యవర్గ సమావేశం విజయవాడలో మే రోజు 6, 7 తేదీలలో జరుగుతుంది. ఈ సమావేశము 8 వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుంది. కార్యవర్గ సభ్యులంతా సకాలంలో హాజరవాలసిందిగా కోరుచున్నాము.

ఏ జెండా?

1. ప్రధాన కార్యదర్శి నివేదిక - చర్చలు
2. ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సమావేశ
3. ప్రదేశ్ మహాసభ నివేదిక
4. జిల్లామహాసభల నివేదికలు
5. పంట సమస్యలు - రుసుం చెల్లింపు విషయం
6. "కూలిపంట" పత్రికా బందాలను చేర్చుట.
7. విశాలాంధ్ర సమైక్యత - తెలంగాణా రక్షణల ఉద్యమం గురించి

ఈ సమావేశాన్ని ప్రత్యేక పరిస్థితులలో జరుపుకుంటున్నా మీరు ఎర్రజెండాలు వున్న తప్పక హాజరు కావలసిందిగా కోరుచున్నాము. పెద్దవర్షాలు మహాజనులంతా ఇంతవరకు మీకు సౌర్యమైనంతవరకు నివేదికలు లేవు సిందిగా కోరుచున్నాము.

రాజనరేష్ చంద్ర భార్యకు కాంగ్రెస్ టికెట్

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 28

మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ నియోజక వర్గం నుండి నిర్మల పోటీచేయడానికి శ్రీదాదాసాహెబ్ తంగ్రకు కాంగ్రెసు టిక్కెట్టు యివ్వాలని ప్రతిపాదనపై కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డులో తీవ్రమైన అభిప్రాయ భేదాలు తలెత్తినట్లు తెలుస్తుంది.

మాజీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ఈ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించినట్లు తెలుస్తుంది.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ కాంగ్రెసుఅధ్యక్షులు శ్రీ నిజలింగప్ప ఈ ప్రతిపాదనను సానుభూతితో పరిశీలించాలని కోరినట్లుతెలుస్తుంది.

చివరకు శ్రీ రాజనరేష్‌చంద్ర భార్య శ్రీమతి లలితాదేవిని పార్లమెంటరీబోర్డు ఎన్నికచేసింది.

అధ్యక్షులు శ్రీ ఏ. బి. వాజ్‌పాయ్ నేడు ప్రకటించారు.

ఈ జిల్లా నిర్మాణానికి వ్యతిరేకంగా దేశవ్యాపిత ఉద్యమాన్ని నిర్వహించడానికి జనసంఘం నిర్ణయించింది. దేశంలోని అన్ని ప్రాంతాలనుండి జనసంఘ్ కార్యకర్తలు కేరళ వెళ్ళి ప్రదర్శనలు జరిపి అరెస్టు అవ్వాలని ఆయన చెప్పారు.

మల్లాపురం జిల్లా నిర్మాణాన్ని వ్యతిరేకించే వారంతా మతతత్వానుయాయులని ఆ సమస్యను సృష్టించేవారే మతాన్ని ప్రోత్సహిస్తున్నారని ఆయన అన్నారు.

ఈసంఘర్ష సమితికి ప్రొ॥ రామగోపాల్ శ్రీ జగన్నాథ్‌రావు జోషి యితరులున్నారు.

ప్రయాణీకుల కార్డు ధరలు పెంపు

ప్రభుత్వ తిరస్కృతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

టారిఫ్ కమిషన్ చేసిన సిఫార్సులను [illegible] కార్డు ధరలు పెంచవలసిందిగా కార్డు [illegible] దానిని చేసిన [illegible] ప్రభుత్వం తిరస్కరించింది.

పార్లమెంటరీవ్యవహారాల మంత్రి శ్రీ [illegible] మంత్రి శ్రీ [illegible] రెడ్డి

సామాజిక వాస్తవ చిత్రణే చరిత్రకారుల కర్తవ్యం

—శ్రీ ఎస్. ఎ. డాంగే ఉద్బోధ

భోపాల్, ఏప్రిల్ 27

సమాజం, సమాజంలోని ప్రజల జీవన విధానం, అభివృద్ధియొక్క వాస్తవ చిత్రీకరణే చరిత్ర కారుల కర్తవ్యం గాని నాయకుల జీవితాలు, వారికి సంబంధించిన యదార్థాల చిత్రణ కాదని భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ. డాంగే చెప్పారు.

చరిత్రను సృష్టించే ప్రజలు, వారి అభిప్రాయాలే గాని, నాయకులు కాదని నిన్న ఇక్కడ జరిగిన చరిత్ర పరిషత్ మహాసభను ప్రారంభిస్తూ చెప్పారు. మహాత్మాగాంధీ నైతిక ప్రజల శక్తిని వలన తన అభిప్రాయాలను మార్చుకోవలసి వచ్చిందన్నారు.

చరిత్ర కన్నా ప్రచారమే ప్రధానమైన జరి తమ గత 200 సంవత్సరాలలో బ్రిటిష్ పాలకులు ఈ దేశ ప్రజలకు బోధించారని శ్రీ డాంగే చెప్పారు. భారత దేశంలో బ్రిటిషు పాలనను విరుద్ధమైన చరిత్రను బోధించాలని వారు కోరుకోలేదు. అంతే కాకుండా తమ పరిపాలనకు బలం చేకూర్చిన పద్ధతిని చెప్పే చరిత్రను వారు బోధించారు. బ్రిటిష్ పాలన కాలంలో నైతిక కొందరు చరిత్ర కారులు ధైర్యంచూపి వాస్తవ చరిత్రను రచించారని శ్రీ డాంగే చెప్పారు.

నేపాల్ - భారత్ సరిహద్దులపై చర్చలు

కాఠ్మండు, ఏప్రిల్ 27

నష్టా ప్రాంతంలోని నేపాల్-భారత్ సరిహద్దులను పరిశీలించేందుకు వాల్మీక నగర్‌లో ఉభయదేశాల ప్రతినిధులమధ్య సంభాషణలు ప్రారంభమైనాయి.

7 గురు సభ్యులుగల నేపాలీ బృందానికి శ్రీ జి. పి. కొయిరాల నాయకత్వం వహించారు.

ఈసారి నేపాల్ డాక్యుమెంట్లు, పటాలు, ఇతర రికార్డులతో తన వాదాన్ని నెగ్గించుకోవడానికి సమావేశంలో పాల్గొంది.

1817 వ సంవత్సరపు పటాల నాధారంగా సర్వే నిర్వహించిన జరిగాలని నేపాల్ కోరుతున్నది.

1968-69 లో రైల్వే ప్రమాదాల తగ్గుదల

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

1968-69 లో రైల్వేప్రమాదాల సంఖ్య 896 కు తగ్గిపోయింది. 16 సంవత్సరాల క్రితం కంటే ఇదితక్కువ అని రైల్వేబోర్డు చైర్మన్ చెప్పారు.

వీటిలో 46 రైళ్ళ ఢీ వలన, 681 పట్టాలు తప్పినందువల్ల, 129 లెవెల్ క్రాసింగు ప్రమాదాలవల్ల, 41 అగ్ని ప్రమాదాలు జరిగాయి.

1967-68లో 1.111 ప్రమాదాలు జరిగాయి. ఈ యేడు లెవెల్‌క్రాసింగ్ ప్రమాదాలు ఎక్కువగా జరిగాయి. మిగతా ప్రమాదాలన్నీ తగ్గిపోయాయి.

లెవెల్‌క్రాసింగ్ ప్రమాదాలు హెచ్చుగా గుజరాత్, పంజాబ్, హర్యానాలలో జరిగాయి.

ఆర్. టి. సి. ఎంప్లాయీస్ కౌన్సిల్ సమావేశం

పశ్చిమ గోదావరి డివిజన్

(విశాలాంధ్ర విలేకరి)

ఏలూరు, ఏప్రిల్ 28

పశ్చిమ గోదావరి డివిజన్ ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ కౌన్సిల్ సమావేశం నిడదవోలులో ఈనెల 25 వ తేదీన జరిగింది.

సమావేశానికి ఏలూరు, తాడేపల్లిగూడెం, భీమవరం, కొవ్వూరు, పైడాగో, డిపోలనుండి కౌన్సిలర్స్ హాజరయ్యారు.

సమావేశానికి శ్రీ కె. నారాయణరాజు అధ్యక్షత వహించారు. కేంద్ర యూనియన్ నాయకులు శ్రీ మారెళ్ళ నరసింహారావు ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను వివరించుతూ వాటిని సాధించుటకు కార్మికులు సమైక్యతతో ఆందోళన సాగించాలని అన్నారు. ఆంధ్ర-తెలంగాణా విభాగాన్ని స్వార్థపర వర్గాలు సృష్టించాయని, ప్రత్యేక తెలంగాణా వాదులు ఆర్. టి. సి. బస్సులను తగలబెట్టుటలాంటి విధ్వంసక చర్యలకు పూనుకోవడం జరుగుతున్నదని విరసించారు.

తెలంగాణా హామీలను అమలుపరచుట ద్వారా నిజాలాంధ్ర ఐక్యతను కాపాడుకోవాలని, మే 1 కేంద్ర కార్మిక సంస్థల తలపెట్టిన విజ్ఞప్తిని సఫలాలను సమర్థించుటకు ఒక ప్రతినిధిని పంపవలసిన అవసరాన్ని తెలియజేశారు. ఆర్. టి. సి. కార్పొరేషన్ వారు తమ మొండివైఖరిని విడనాడి అన్ని డిపోలలోనూ ఇంటి అద్దె అలవెన్సు మంజూరు చేయవలసిందిగాను, రివైజుడు స్కేలుఅమలు, తదితర సమస్యలను పరిష్కరించాలని సమావేశంలో కోరారు.

సమావేశంలో పైడాగో డిపోలో ఎంప్లాయీస్ యూనియన్ పక్షాన్ని స్వల్ప వ్యవధిలో 76 శాతం చేర్పించినందుకు పైడాగో డిపో ఇన్స్పెక్టర్ శ్రీ శేషశంకర పాత్రుడును పూలమాలతో సత్కరించారు.

(వి. వి.)

చతుర్థ పంచవార్షికలో జాతీయ విధానాలు

జనసంఘ్ కార్యవర్గ తీర్మానం

దీన్ దయాళ్‌నగర్, ఏప్రిల్ 27

ఉద్యోగం, ఆదాయాలు, ధరలు, ఉత్పత్తుల పైన నాధార ప్రణాళికలో అన్ని అర్థిక అవసరాలను దృష్టిలో వుంచుకొని జాతీయ విధానాలను రూపొందించవలసి వుందని అఖిల భారత జనసంఘ్ కార్యవర్గ సమావేశం నేడు డిమాండ్ చేసింది.

కార్మిక అశాంతిని గురించి కార్యవర్గం తీర్మానించి మహాసభ మందుంచింది. అధికోత్పత్తులను పెంచవలసివుందనగా పరిశ్రమలలో అశాంతి రేగడం వల్ల సమావేశం అసంతృప్తిని ప్రకటించింది.

భద్రాద్రి పర్ణశాలకు ప్రమాదస్థితి

భద్రాచలం, ఏప్రిల్ 28

ఇటీవల సంభవించిన భూకంపనవల్ల దెబ్బతిన్న భద్రాచలం తొలి పర్ణశాల దేవాలయాన్ని పురాతత్వ శాస్త్రాయ కమీషనర్ కార్యాలయం ఎక్జిక్యూటివ్ ఇంజనీరు పరిశీలించారు. అయన వెంట రాష్ట్రి శిల్పి నున్నారు. వెంటనే తగు చర్యలు తీసుకోవలసిందిగా తెలియజేస్తూ వారు తమ నివేదికను కమీషనర్‌కు రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు.

ఏ సమయంలో నైనా దేవాలయం కూలిపోవచ్చునని తమ భయాన్ని వివేదికలో తెలియజేయడం జరిగిందని వారు పత్రికా విలేకరులతో అన్నారు. వెంటనే దేవాలయంపై నున్న విమానాన్ని తొలగించటం అవసరమన్నారు. భూకంపనలవల్ల విమానంలో అనేక పగుళ్ళు ఏర్పడినవని అందువల్ల విమానం ఉత్తరదిశకు ఒరిగిపోయి వుందని అన్నారు.

విమానాన్ని తొలగించే ముందు దేవతా విగ్రహాలను వేరే ప్రదేశానికి తరలించాలన్నారు.

దేవతా విగ్రహాలను తొలగించటానికి అగమసంబంధితులు, అర్చకులు తమ వ్యతిరేకతను తెలియజేస్తున్నారు. దేవతా విగ్రహాలకు రక్షణ కల్పించి విమానాన్ని తొలగించవలసిందిగా వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారని వారు చెప్పారు.

ఆంధ్ర రచయిత్రుల మహాసభ ఆహ్వాన సంఘ సమావేశం

గుడివాడ, ఏప్రిల్ 28

గుడివాడలో జిల్లా నరవత్తు అతిథి గృహంలో ఈ నెల 19 వ తారీఖున ఆంధ్ర రచయిత్రుల మహాసభ ఆహ్వాన సంఘ సమావేశం జరిగింది. సమావేశానికి శ్రీమతి బుర్రుసుమిల్లి రాజేశ్వరమ్మ అధ్యక్షత వహించారు.

రచయిత్రులసంఘ అధ్యక్షురాలు శ్రీమతి పూరి లక్ష్మీకాంతమ్మ మాట్లాడుతూ ఆంధ్ర రచయిత్రుల నాల్గవ మహాసభ మే 2, 3, 4 తేదీలలో జరుగుతుందన్నారు. ఈ మహాసభకు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహిస్తారని, కేంద్రమంత్రిని శ్రీమతి సరోజినీ మహిషి మహాసభకు ప్రారంభోత్సవం జరుపుతారని అన్నారు. ప్రముఖ రచయిత్రులెందరో ఈ మహాసభకు పాల్గొన వస్తారని అన్నారు.

ఈ సందర్భంలో "మురళి" అనే ప్రత్యేక సంచికను ప్రచురించనున్నారు. రాష్ట్రం నలుమూలలనుండి సోదరీమణులు వచ్చి సదస్సు జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ రంగంపై నిజలింగప్ప వ్యాఖ్య

చంద్రశేఖర్ ప్రభృతుల సవరణ తిరస్కృతి

నేరేడాంనగర్, ఏప్రిల్ 27

"ప్రభుత్వ రంగాన్ని అప్రతిష్ట పాల్జేయడానికి అధ్యక్షోపన్యాసంలో జరిగిన ప్రయత్నాలకి" అంతోనను వ్యక్తంచేస్తూ రాజకీయ తీర్మానానికి సవరణను ప్రతిపాదించాలని శ్రీయుతులు ఉల్లాదేశెర్ మోహన్‌పాటియా, కృష్ణకాంత్, చంద్రజిత్ యాదవ్, కె. డి. మాలవీయాలు చేసిన అభ్యర్థనను కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప త్రోసిపుచ్చారు.

అధ్యక్షోపన్యాసంలో వ్యక్తం చేసిన అభిప్రాయం కాంగ్రెస్ అంగీకృత విధానాలకు వ్యతిరేకంగా వుందని ఆ సవరణలో పేర్కొన్నారు.

సవరణను త్రోసిపుచ్చుతూ, అధ్యక్షోపన్యాసంపై ఏ విధమైన సవరణలను ఆమోదించనని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

సోషలిజాన్ని తాక తల్చుకోని శ్రీ నిజలింగప్ప

కాంగ్రెస్ 72 వ మహాసభలో అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నిన్న చదివిన 5 వేల పదాల అధ్యక్షోపన్యాసంలో సోషలిజం అన్న మాటను ఎక్కడా ప్రస్తావించలేదు.

ప్రభుత్వరంగమొత్తం అయనవిమర్శకు గురయింది. ప్రభుత్వ రంగంలో భారీ పరిశ్రమలు నెలకొల్పే ప్రయత్నాన్ని సమీక్షించుకోవలసి వుందన్నాడు.

నడుకులకున్న గిరాకీ, ఉత్పత్తిశక్తి గురించి సరైన అంచనా లేనిదే ప్రభుత్వ రంగంలో భారీ పరిశ్రమలు నెలకొల్పదలి కుండా చూడాలన్నారు.

ప్రభుత్వ రంగంలోని పరిశ్రమల యాజమాన్యం బాగాలేదని, వాటి పూర్తి ఉత్పత్తి శక్తి ఉపయోగించబడుటలేదని, అవి చాలా అశాస్త్రీయమైన పంథాలో పనిచేస్తున్నాయని శ్రీ నిజలింగప్ప అన్నారు. కొన్ని పరిశ్రమల్లో కార్మికులు ఎక్కువగా వున్నారని, నీటి సర్వసానంగా నష్టాలు వస్తున్నా యన్నారు.

గుత్త పెట్టుబడులకు అనుకూలం కాదు

శ్రీ నిజలింగప్ప ప్రకటన

నేరేడాంనగర్, ఏప్రిల్ 28

గుత్త పెట్టుబడులకు తాను అనుకూలం కాదని, ప్రభుత్వరంగ పరిశ్రమలకు వ్యతిరేకంగాదని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప నేడిక్కడ అన్నారు.

విస్తృతసమావేశం ముగింపు సందర్భంగా నిన్నటి అధ్యక్షోపన్యాసంలో గుత్త పెట్టుబడులు, ప్రభుత్వరంగ పరిశ్రమలపై తన అభిప్రాయాలను శ్రీ నిజలింగప్ప వివరించారు.

తన ప్రసంగంపై తీవ్రమైన అభిప్రాయాలను వెల్లడించటం జరిగిందని శ్రీ నిజలింగప్ప అన్నారు. అందుకు నేను విచారపడటం లేదు. విమర్శలను ఆహ్వానిస్తాను. అని శ్రీ నిజలింగప్ప పేర్కొన్నారు. మన అభిప్రాయాలను మనం నమ్మినట్లయితే, ప్రజలకు సేవ చేయగలం అని అన్నారు.

రాజకీయ జీవితం ప్రారంభం నుండి గుత్త పెట్టుబడి దారులకు వ్యతిరేకమని అన్నారు. ఆదికార కేంద్రీకరణకు నేను వ్యతిరేకివి. అన్నిరకాలగుత్తదోపిడీలకునేను వ్యతిరేకివి. ప్రయివేటు రంగం తప్పుగా ప్రవర్తించినట్లయితే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని జాతీయం చేయాలి అని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

మైసూరు రాష్ట్ర ముఖ్యమంత్రిగా వున్నప్పుడు చిన్నకార్లను తయారు చేసేందుకు లైసెన్సు యివ్వవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరానని కాంగ్రెస్ అధ్యక్షులు అన్నారు. అది పెద్ద గుత్తపెట్టుబడి అని రాసి వుండేదని అన్నారు.

తాను సోషలిస్టును కాదని పేర్కొనటం జరిగిందని. అయితే వాస్తవానికి తాను సోషలిస్టునని శ్రీ నిజలింగప్ప అన్నారు. అయితే బయట నుండి సోషలిజాన్ని ఆశ్రయించకోను. భారత మూడవ సోషలిస్టును. నేనే అని ఆయన పేర్కొన్నారు.

ప్రతివారు కష్టించి పనిచేశారు. అందరికి అవసరమైన అవకాశాలు కల్పించడం జరిగిందని శ్రీ నిజలింగప్ప తన సోషలిస్టు పంథాను వివరించారు.

యువజనోద్యమాల నిర్మాణంలో కాంగ్రెస్ నాయకత్వ వైఫల్యం

యువజన కాంగ్రెసు నాయకుల విమర్శ

నేరేడాంశర్యనగర్, ఏప్రిల్ 28

దేశంలో ప్రజాయుతమైన యువజన ఉద్యమాలను నిర్మించడంలో కాంగ్రెసు నాయకత్వంవైఫల్యమైందని యువజనకాంగ్రెసు నాయకులు నేడు నిందించారు

72వ కాంగ్రెసు మహాసభలలో యువజన కాంగ్రెసు 4గురు సాధారణ కార్యదర్శుల కేంద్ర నాయకత్వాన్ని నేడు నిందించారు.

నిరాశాలను నిర్మించడం మీరే నాయకత్వం చేస్తున్నదని వారన్నారు.

ఈ విధానం ద్వారా యువజనులను ఆకర్షించలేము. నాయకత్వం తన విధానాలను మార్చుకోవట్లయితే ప్రజాస్వామ్యం నాశనమౌతుందని వారు ప్రకటించారు.

కాంగ్రెసు యువకుల కార్మికుల శ్రేణుల కాపుదిశ పోగొట్టబడుతుంది

దేశంలో రగానికి ప్రజా ప్రతిపక్షం కాగలదని వారు పేర్కొన్నారు.

జోర్డాన్ లోయలో 20 మంది ఇజ్రాయిల్ సైనికుల వధ

అమ్మాన్, ఏప్రిల్ 27

దక్షిణ జోర్డాన్ లోయలో ఇజ్రాయిల్-జోర్డాన్ సైన్యాలమధ్య జరిగిన రెండు గంటల పోరాటంలో 20 మంది ఇజ్రాయిలీ సైనికులు మరణించారు.

జోర్డానుకు ఎలువంటి నష్టం జరవలేదు రెండు ఇజ్రాయిల్ టాంకులు, 5 సైనిక శకటాలు ఒక గస్తీస్థావరం ధ్వంసం అయినాయి.

జోర్డాన్ లోయలో పనిచేసుకుంటున్న ఇద్దరు జోర్డాన్ రైతులపై ఇజ్రాయిల్ సరాలు కాల్పులు జరపటంతో ఈ పోరాటం ప్రారంభం అయింది.

సూయజ్ వెంట

ఈజిప్టు-ఇజ్రాయిల్ దళాలమధ్య సూయజ్ వెంట 120 మైళ్ళ పొడవునా నేడు టాంకు, శతఘ్ని పోరాటం జరిగింది.

ఉదయం ప్రారంభమయిన పోరు మధ్యాహ్నం వరకు కొనసాగింది.

మొదట ఇజ్రాయిల్ దళాలే కాల్పులు జరిపాయి.

ఇజ్రాయిల్ బెదిరింపు

సూయజ్ వెంట పరిస్థితులకు స్వస్తిచెప్పకపోతే తీవ్ర సైనిక చర్య తీసుకుంటామని ఇజ్రాయిల్ ప్రభుత్వం ఈజిప్టు ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

మొన్న ఈ హెచ్చరికను ఈజిప్టు విదేశాంగ శాఖకు, ఇజ్రాయిల్ ప్రధాని పంపించారు.

పార్కల్‌లో తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గ సూచన

వరంగల్లు, ఏప్రిల్ 28

పార్కల్ తాలూకా కమ్యూనిస్టు కార్యవర్గ సమావేశం పార్టీ కార్యాలయంలో ఈనెల 26 వ తారీఖున జరిగింది. సమావేశానికి శ్రీ లెక్కల రామిరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ కొండపల్లి గోపాలరావు పార్టీ వివేదికను సమర్పించారు.

శ్రీ గోపాలరావు మాట్లాడుతూ తెలంగాణా సమస్య పరిష్కారానికి ప్రధానమంత్రి రౌండ్ టేబిల్ సమావేశానికి ఏర్పాటుచేయాలన్నారు.

తెలంగాణా రక్షణల అమలుకు రాజ్యాంగ బద్ధమైన హామీలను అమలుజరిపారు. ముల్కీ నిబంధనలపై సుప్రీంకోర్టు తీర్పు దుష్ట రాజ్యాంగాన్ని మార్చాలని. తెలంగాణా మిగులు నిధులను ఆంధ్రాంతలో సక్రమంగా వినియోగపరిచేట్లు చూడాలని అన్నారు. తెలంగాణా రక్షణల అమలుకు అంటోనను కొనసాగించడంవలనిందగా విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని వ్యతిరేకిస్తూ కార్యవర్గం ఒక తీర్మానాన్ని చేసింది. ఆంధ్రప్రదేశ్ ఐక్యతకొరకు బహిరంగ సమావేశాలు జరుపాలన్నారు. ఇన్నీపేట, కీగొండ, కొత్తంద, స్యాయిపేట, భగీరథపేట మొదలగువోట్ల బహిరంగ సమావేశాలు జరుపాలన్నారు. కొత్తంద బహిరంగ సమావేశానికి ప్రదేశ్ కమ్యూనిస్టు నాయకులను ఆహ్వానించారు. పోలీసుల దౌర్జన్యాలను తీవ్రంగా ఖండించారు.

మదురై మున్సిపల్ ఎన్నికల్లో ఏ పార్టీకి మెజారిటీలేని స్థితి

మార్క్సిస్టులసంఘటనకు ఓటమి

మదురై, ఏప్రిల్ 27

మదురై మున్సిపల్ ఎన్నికలలో నేటి రాత్రి ప్రకటించిన ఫలితాల మేరకు ఏ ఒక్క రాజకీయ పార్టీకి మెజారిటీ రాలేదు.

47 స్థానాలకు పోటీచేసిన కాంగ్రెసు 23 స్థానాలలోగెల్చి ఒకే ఒక పెద్దపార్టీగా రంగంలో నిలిచింది. 30 స్థానాలకు పోటీచేసిన డి. యం. కె. 18 స్థానాలను గెల్చుతుంది

డి. యం. కె. ప్రతిష్టా స్థానాలను గెల్చుకున్నది. ఇక్కడ విశేషమేమంటే ఒకే ఒక స్థానంలో గెల్చిన మార్క్సిస్టులు మొత్తంమీద ఓడిపోయారు. మార్క్సిస్టులు ఏర్పరచిన ప్రోగ్రెసివ్ యునైటెడ్ ఫ్రంటు పక్షాలు ఒక్కటి కూడా గెలువలేదు.

జనసంఘానికి రెండు. పార్వర్డ్‌బ్లాకుకు 2. స్వతంత్రపార్టీ కి1. లభించాయి.

పార్టీల బలాబలాలు యీ క్రింది విధంగా వున్నాయి:

కాంగ్రెసు	23
డి. యం. కె.	18
జనసంఘ్	2
ఫార్వర్డ్‌బ్లాకు	2
ఇండిపెండెంటు	1
స్వతంత్ర	1
కమ్యూనిస్టు(మా)	1

20 స్థానాలున్న తిరుచురీ పీట మున్సిపాలిటీలో కాంగ్రెసు, డి. యం. కె. లకు సమానంగా 8 సీట్లు లభించాయి. మిగిలిన రెండు సీట్లు ఇండిపెండెంట్లకు దక్కాయి.

యిప్పటివరకూ యీ మున్సిపాలిటీ కాంగ్రెసు పాలనక్రింద వుంది.

పాలనలున్న కాంగ్రెసు నాయకత్వం యీ పరిస్థితిని ఎలా ఎదుర్కొంటుందని వారు చెప్పారు.

యువజనులలో విశ్వాసం తొలగించేందుకు ఒక కమిటీని నియమించి లోపాలను ఎత్తిచూపాలని కోరారు.

కాన్సాగా వచ్చిన అమెరికా గోధుమల బ్లాక్ మార్కెట్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

కరువు ప్రాంతాలలో ఎంఎంటీ చేయటానికిగాను, అమెరికా కాన్సాగా యిచ్చిన 13 వేల టన్నుల గోధుమను బ్లాక్‌మార్కెట్‌లో కొందరు అమ్ముతున్న వివరం గురించి కేంద్ర అహారాధ పరిశోధక శాఖ దృష్టికి తీసుకువచ్చినదని. అహారశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. షింథే నేడు లోక్‌సభలో చెప్పారు.

శ్రీ యస్. అయ్యర్ (స్వతంత్ర) మరో సమస్యను సభ్యులు తెచ్చిన కాల్‌అటెన్షన్ తీర్మానానికి మంత్రి జవాబిస్తూ, కొన్ని స్వచ్ఛంద సంస్థల ద్వారా మండలి అహారపదార్థాలు అనుమతి పరికరాలు వంటి వాటిని దేశంలో వంతటా నికి పీలుగా భారతదేశంతో అమెరికా ఒప్పందం కుదుర్చుకుందని మంత్రి చెప్పారు.

ఈ సరకులను రేవుల దగ్గరనుంచి, ఆయా స్వచ్ఛంద సంస్థలు నియమించిన వ్యక్తికి చేర్చటం ప్రభుత్వ కర్తవ్యమని అన్నారు.

1968 తర్వాత వర్క్ సర్వేసుద్వారా 9.641 బస్తాలు ఎంఎంటీకి అనుమతి యివ్వబడిందని చెప్పారు.

ప్రత్యేక తెలంగాణా వాదులకు నిజలింగప్ప విజ్ఞప్తి

నేరేడాం నగర్, ఏప్రిల్ 27

తెలంగాణా ప్రాంత ప్రజలకు న్యాయం చేకూరే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న దృష్ట్యా ప్రత్యేక తెలంగాణా వాదాన్ని విడనాడవలసిందిగా తెలంగాణాలోని కాంగ్రెసు సభ్యులకు శ్రీ నిజలింగప్ప విజ్ఞప్తి చేశారు.

శ్రీ నిజలింగప్ప చేసిన విజ్ఞప్తిపై శ్రీ కొండాలక్ష్మణ బాప్జీ విస్తూ సానుభూతి విదేశాలం ఉపయోగించినంత మాత్రాన ప్రజలకు ఒరిగేదేమీ వుండదన్నారు.

ఆనవు తెలంగాణాకి వున్న యదార్థ పరిస్థితి ఏమిటో తెలుసుకోవాలని గాని. ప్రజల సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకొనవలసిన గాని కేంద్రప్రభుత్వం ముమ్మరంగా నెలిబుద్ధులేదని శ్రీ లక్ష్మణ్ పేర్కొన్నారు.

గత మూడు నెలలుంచి పరిస్థితి అంతకంతకూ దిగజారుతున్నా ఏ ఒక్కరూ ఆ ప్రాంతానికివచ్చి ప్రజలను కదుపుకో లేదని అరోపించారు.

ఈజిప్టు మంత్రివర్గ సమాలోచనలు

కైరో, ఏప్రిల్ 28

సూయజ్ వెంట నిన్న 9 గంటల పాటు జరిగిన సుదీర్ఘ పిరంగి పోరు గురించి. మొత్తం పశ్చిమాసియా పరిస్థితి గురించి ఈజిప్టు మంత్రివర్గం రాత్రిదర్బారు జరిపింది.

మంత్రివర్గ సమావేశం నాలుగు అధ్యక్షతన 3½ గంటలు పాటు జరిగింది. వచ్చిన ఆసియా సమస్య పరిష్కార యత్నాల గురించి విదేశాంగ మంత్రి రియాద్ యిచ్చిన వివేదికను పరిశీలించింది.

జోమారబ్
శక్తివంతమైనది • దర తక్కువైనది
బాగు
60
ఒక్కటే ఉపయోగం
గింజ బయటపడి జోమా-ఆయిల్-జల్-ఇన్ పేపర్ తడిస్పర్శ అలుపు
బారువైరాలకు
ఖరీదు రూ. 5.15 మరియు రూ. 1.64 పోస్టులు 10

ఆంధ్ర ప్రదేశ ప్రభుత్వము

సీలువేసిన లమ్సమ్ కాంట్రాక్టు పద్ధతిన ఈ క్రింద కవబరచిన పనికిగాను టెండర్లు నిత్తూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (రహదార్లు మరియు భవనములు) వారిచే, రిజిస్టరయిన మూడవ తరగతి (III క్లాస్)కు చెందిన కంట్రాక్టర్ల నుండి 15-5-1969 వ తేదీ సాయంత్రము 4.00 గంటలవరకు (బి. యస్. టి.) తీసికొనబడును. ఆ రోజు సాయంత్రమే గంట 4-05 నిమిషములకు (బి. యస్. టి.) టెండరు తెరువ బడును.

టెండరు ఫారములు వగైరా ఆఫీసు పనివేళలు కాలమున 12-5-1969 నుండి 15-5-1969 తేదీ వరకు అమ్మకపు పన్ను తోసహా టెండరు ఫారము ఖరీదు చిత్తూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (రహదార్లు మరియు భవనములు) వారి పద్దుకు III అదర్ రెవిన్యూస్ క్రింద చలానుకట్టి ఆఫీసునుండి పొందవలయును. ఈ సొమ్ము ఏ పరిస్థితిలోనూ వాపసు చేయబడదు.

క్రింద కవబరచిన దరావత్తు సొమ్ము ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి పద్దుకు 'రెవిన్యూ డిపాజిట్' క్రింద చెల్లించి చలాను టెండరు ఫారముతో జతపరచి టెండరు చేయవలయును. దరావత్తు సొమ్ము చలాను జతపరచని టెండర్లు చెల్లనేరవు.

గమనిక: (1) టెండర్లు వేయగోరువారు తమకు టెండరు ఫారము కావలయునను దరఖాస్తును 8-5-1969 తేదీగానీ అంతకు ముందుగా, గానీ దాఖలు చేయవలయును. దరఖాస్తు ఫారమును తేదీ 9-5-1969 ఇంజనీరు వారి ఉత్తర్వులతో వాపసు తీసుకొని, టెండరు ఫారము ఖరీదు, దరావత్తు సొమ్ము కట్టవలయును.

(2) సెక్యూరిటీ డిపాజిటులకు బదులు బిల్లులనుండి ముందుగా 7½% వట్టుకోవబడును.

(3) క్రొత్త నిబంధనల ప్రకారము నమోదు చేయబడిన వారి టెండరు మాత్రమే పరిశీలింపబడును.

వ. నెం.	పనిపేరు	పనిపై అంచనా విలువ	పనిపై బయానా	టెండరుఫారం ఖరీదు	పనిపూర్తి గడువు
			రు. పై	రు. పై	
10	శ్రీ వెంకటేశ్వరా వైద్యకళాశాల యొక్క పనితి గృహముపై మొదటి అంతస్తునిర్మాణం	ఎస్. ఎస్.	58,000	20.00	18 నెలలు

(సం.) ఎస్. ఎస్. హండ.

మీరు ఏది అసలైనదో చెప్పగలరా?

ఒక మంచి ఉత్పత్తికి స్థానంలో నకలీ ఉత్పత్తి చేయబడుతుంది. ఒక్కొక్కప్పుడు నకలీ వస్తువు అసలు ఉత్పత్తిలాగ కనబడుతుంది.
కిర్లోస్కర్ 5 హార్స్ పవర్/ఎం 1 డీజిల్ ఎంజిన్‌కు రంగు, ఆకారము, సైజు మరియు సైలెన్సర్ పట్టుపుడు నకలు తయారుచేయబడుతోంది. అయితే, కిర్లోస్కర్ ఎం 1కు నాణ్యత, విశ్వసనీయత, మరియు పనితనాలతో పనిచేయుట.
మెందలగు ప్రమాణములు కలవు. అందువలన నకలీదాలు, దానికి సరిపోవునంగా ఎప్పుడూ రేయలేవు
కిర్లోస్కర్ ఎం 1. వ్యవసాయము మరియు పరిశ్రమ మెందలగు వివిధ ఉపయోగములకు అనువుగా నుండే సింగిల్ సిలిండర్ డీజిల్ ఎంజిన్.
ఇది సత్వరము ఆరంభమగు, పొదుపుగలదు. దాలాకాలం మన్నికతో మరియు నిరంతరకృషి కర్షకులకు పని చేయుటలో దానికి ఒక పేరుకలిగింది. ఇంధనాన్ని, అది సత్వరం కాల్చేం అర్హమైన ప్రమాణముగల, స్వచ్ఛ ఫర్నేస్. అమ్మకం దరువాత సర్వీసు సదుపాయం గలదు.



Kirloskar
కిర్లోస్కర్ ఎం 1
డీజిల్ ఎంజిన్

అసలైన కిర్లోస్కర్ ఎం 1కు హార్స్ పవర్ ఎంజిన్‌ను కొనండి. ఎప్పుడు పాడు అయిపోతుంది పాడుయదు!

కిర్లోస్కర్ ఆయిల్ ఎంజిన్స్ లి., ఎబ్బాస్టన్ రోడ్, పుణా, పూనా (ఇండియా)



మీరు గిడ్డంగులను వుపయోగిస్తున్నట్లయితే....

స్టోరు శుభ్రంగాను, చెమ్మగిలకుండాను వుంటుందని దృఢపరచుకోండి; బస్తాలను గోడలకు 2 అడుగుల దూరంలో అడ్డంగా పేర్చండి. నేలపై చెక్కలుగాని, పోలథీన్ షీట్లనుగాని పరచండి; పక్షులను దూరంగా వుంచటానికి కిటికీలకు, వెంటిలేటర్లకు ఇనపతీగల వల బిగించండి; అప్పుడప్పుడు స్టోరును తనిఖీచేయండి; ఏవైనా కీటకాలున్నట్లయితే దూపం వేయండి; ఎలుకలకు ఎరలద్వారా మందుపెట్టి చంపండి;

ధాన్యాన్ని నిలవచేయటానికి క్రొత్తగా రూపొందించబడిన లోహపు పీపాలు దోహదకారిగా వుంటాయి వీనిలో నిలువచేసినట్లయితే చెమ్మ, కీటకాలు, ఎలుకలు, పక్షులు ధాన్యాన్ని పాడుచేయలేవు.

లోహపు పీపాలు ఇతర ఊర్లకు పంపటానికికూడా అనువుగా వుంటాయి. ప్రాంతీయంగాకూడా సరసమయిన ధరలకు వీనిని తయారు చేయవచ్చును.

ధాన్యాన్ని భద్రపరచటమంటే ధాన్యాన్ని పండించినట్లే

ఇతర వివరాలకు ఈక్రిందివారిని సంప్రదించండి:
డైరక్టరేట్ ఆఫ్ స్టోరేజ్ అండ్ ఇన్‌స్పెక్షన్, డిపార్టుమెంట్ ఆఫ్ ఫుడ్ క్రషి భవన్, న్యూఢిల్లీ.

విశాలాంధ్ర పత్రిక, ఏలూరు అనుబంధ ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్: వేణుంబాక్క శ్రీకృష్ణ. మేనేజర్: స్వతంత్ర అడ్వర్టైజింగ్స్ విజయవాడ-1.